గురువారం 2, జనవరి 2025
https://www.telugudesam.org
# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సీఎస్ విజయానంద్‌కు శుభాకాంక్షల వెల్లువ 3

నిరుద్యోగులకు ఇక స్వర్ణ యుగమే
- ఇది కూటమి కృషి: విప్ వేపాడ 6

# 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం

## మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి చంద్రబాబు



- కూటమికి చారిత్రక విజయం కట్టబెట్టారు
- ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం
- ఐదేళ్ల జగన్‌రెడ్డి విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం
- నేరాలు, ఘోరాలకు కేరాఫ్ గత వైసీపీ పాలన
- చిక్కుముడులు విప్పుకుంటూ ముందుకువెళుతున్నాం
- రాజకీయ కక్షలు ఉండవు..తప్పు చేస్తే వదిలేదు
- ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా
- సూపర్-6 హామీలు కచ్చితంగా అమలు చేస్తాం

3



సీఎం చంద్రబాబుకు డైరీ అందజేస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు 4



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2

# 2025 గేమ్ ఛేంజర్ కావాలి



- నూతనత్వం, సాంకేతికతతో అద్భుత ఫలితాలు
- స్మార్ట్ వర్క్ చేయండి.. టెక్నాలజీని జోడించండి
- స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల సాధనకు కృషిచేయాలి
- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్ర దశ దిశ మారుస్తుంది

సచివాలయంలో ముఖ్య అధికారులతో చంద్రబాబు 2

# రూ.24 కోట్ల

## సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

- నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం
- 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం 3

## 20 నుండి సీఎం బృందం దావోస్ పర్యటన

- 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2025' సదస్సుకు హాజరు
- ప్రపంచ ఆర్థిక వేదికపై మంత్రి లోకేశ్ ప్రెజెంటేషన్ 3


## వెల్లివిరిసిన వాత్సల్యం

# నిదానంగా నిబ్బరంగా.. నిండుదనం మెండుగా

- అడిగాడని అభిమాని గుండెపై సంతకం 6
- కొత్త ఏడాది తొలిరోజు సీఎం చంద్రబాబు పయనం









## నూతనోత్సాహం

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో అనుకోకుండా కలిశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## విధ్వంసకారి..

# ఆర్థిక ఉగ్రవాది!



- పరిశ్రమలను తరిమేసి..ప్రాజెక్టులను అడ్డుకుని..
- అవినీతి, అక్రమాలతో రాష్ట్ర సంపదకు గండి
- అన్ని శాఖల నిధులనూ దారిమళ్లించారు
- ప్రభుత్వ ఆస్తులనూ తాకట్టు పెట్టి విధ్వంసం
- జగన్ అండ్ కో దోపిడీతో ఆర్థిక వ్యవస్థ పతనం
- ఐదేళ్లలో పడిపోయిన రాబడితో పాలనపై ప్రభావం

7

## గ్రామ స్వరాజ్ అభియాన్‌లో

# ఏపీకి రెండో స్థానం

6

- పవన్ సారథ్యంలో ఆరు నెలల్లోనే పురోగతి
- జగన్‌రెడ్డి పాలనలో 24వ స్థానంలో రాష్ట్రం
- 2,56,138 శిక్షణలు, సమావేశాల నిర్వహణ

రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం కూటమి వచ్చాక పవన్‌కళ్యాణ్ సార థ్యంలో తొలి ఆరు నెలల్లోనే పురోగతి సాధించి ఈ ఘనత అందుకుంది.

## వైద్య సిబ్బందికి మంత్రి సత్యకుమార్ లేఖ


- ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యసేవల్లో లోపాలు సరిదిద్దాలి
- సేవల నాణ్యతకు సిబ్బంది పునరంకితం కావాలి
- ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్‌కు ప్రజారోగ్యం ముఖ్యం 8

చైతన్యరథం

# నూతనోత్సాహంతో పనిచేద్దాం

అమరావతి (చైతన్యరథం): కొత్త సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సచివాలయంలో అధికారులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సమావేశానికి సీఎస్, డీజీపీ, సీఎంవో అధికారులతో పాటు ఆయా శాఖల ముఖ్యకార్యదర్శులు హాజరయ్యారు. రోజువారీ సమీక్షలకు భిన్నంగా జరిగిన మాటామంతీలో తన ఆలోచనలు, ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాలు వివరించిన సీఎం... ఆ అంశాలపై అధికారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం ఒక టీంగా కలిసి పని చేద్దాం.. ప్రజల జీవితాలు మారుద్దామని తన ఆలోచనలను పంచుకున్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్న ఆయన మార్పు తేవాలనే సంకల్పానికి నూతనత్వం, సాంకేతికత జోడిస్తే శాఖ ల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ముందుగా అధికారులకు, వారి శాఖలలో పనిచేసే ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో ఒక పాజిటివ్ ఎనర్జీతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాలసీలకు సంబంధించి తన అనుభవాలను గుర్తు చేసి వారికి సూచనలు చేశారు. 2025 సంవత్సరం లక్ష్యాలు ఏమి టి, పనితీరు ఎలా ఉండాలనేది వారికి వివరించి కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖలో కూడా ఫలితాలు సాధించేలా పని జరగాలని అభిప్రాయపడ్డారు.





- కొత్త సంవత్సరం.. కొత్త ఆలోచనలతో సాగుదాం
- 2025 అతిపెద్ద మార్పునకు గేమ్ చేంజర్ కావాలి
- పేదల జీవన ప్రమాణాలు పెంచేలా పనిచేయాలి
- నూతనత్వం, సాంకేతికతతో అద్భుత ఫలితాలు
- ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి
- పేదల జీవితాలను మార్చేలా సంస్కరణలు ఉండాలి
- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా నిర్ణయాలు చేద్దాం
- స్మార్ట్ వర్క్ చేయండి.. సాంకేతికను జోడించండి
- స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల సాధనకు కృషిచేయాలి
- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్ర దశ దిశ మారుస్తుంది
- సచివాలయంలో ముఖ్య అధికారులతో చంద్రబాబు
- ఆలోచనలు, ప్రాధాన్యతలు, లక్ష్యాలు వివరించిన సీఎం

### సంస్కరణలు పేదలకు వ్యతిరేకం కాదు

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో సంస్కరణలు అంటే పేదలకు వ్యతిరేకం అనే ప్రచారం ఉండేది. కానీ నాడు ధైర్యంగా సంస్కరణలు అమలు చేశాం. వెనుకడుగు వేయ కుండా కొత్త పాలసీలు తీసుకువచ్చి అమలు చేశాం. సంస్కరణలు పేదలకు వ్యతిరేకం కాదు.. పేదల జీవితాలు మార్చేవి అని నాడు తీసుకున్న నిర్ణయాలు నిరూపించాయి. అందుకే పేదల జీవితాలను మార్చే సంస్కరణల అమలులో ఎప్పుడూ చొరవ చూపు తాను. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో కూడా సంస్కరణలు మొదలు పెట్టాం. నేషనల్ హైవేల విషయంలో నాడు తీసుకున్న నిర్ణయంతో స్వర్ణచతుర్భుజి రోడ్లు వచ్చాయి. ఓపెన్ స్కై పాలసీ వల్ల విమానయాన రంగంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పీపీపీ విధానం వల్ల సంపద సృష్టి జరిగింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిం చాయి. నాడు హైదరాబాద్‌లో చేసిన ప్రతి అభివృద్ధి నేడు అద్భుత ఫలితాలను ఇస్తోంది. ఆయా నిర్ణయాల సమయంలో తాను ఎదుర్కొన్న విమర్శలను కూడా గుర్తుచేసుకున్నారు. అయినా సరే మంచి సంకల్పంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ఫలితాలు వచ్చాయని తెలిపారు.

### 2019లో కొనసాగి ఉంటే...

విభజన తరువాత మళ్లీ ఏపీలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేప ట్టాం. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే రాష్ట్రం ఎంతో పురోగతి సాధించేది. రాష్ట్రాల అభివృద్ధిలో సుస్థిర ప్రభుత్వం అనేది కూడా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా ప్రాజె క్టులు పూర్తి అవుతాయి. ప్రజలకు మేలు జరుగుతుంది. 2024 ఎన్నికల్లో ప్రజలు తిరుగు లేని తీర్పు నిచ్చారు. ప్రభుత్వంపై అనేక ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయి. వీటిని నెరవేర్చే క్రమంలో అనేక నిర్ణయాలు తీసుకున్నాం. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలసీలు తెచ్చాం. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి. ఇది మంచి పరిణామం. మనకున్న పేరుతో, కొత్తపాలసీతో మళ్లీ పెట్టుబడులు వస్తున్నాయి. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాం...ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాం. దీనికి అనుగుణంగా సమస్త అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు.

### వేగంగా నిర్ణయాలు.. తొందరగా ఫలితాలు

రాష్ట్రం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. తొందరగా ఫలితాలు రాబట్టాలి. టెక్నాలజీ సాయంతో చాలా మంచి ఫలితాలు వస్తాయి. ప్రతి శాఖ లో టెక్నాలజీ వాడకాన్ని పెంచాలి. రానున్న రోజుల్లో 150 సర్వీసులు వాట్సాప్ ద్వారా ఇవ్వనున్నాం. దీనికి సమాయత్తం కావాలి. ఆధార్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తాం. ప్రతి ఇల్లు జియో ట్యాగ్ చేస్తాం. పింఛన్లు ఇంటి వద్దనే ఇచ్చారా లేదా అనేది రియల్ టైంలో తెలిసిపోతుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీసీ కెమేరాలు, డ్రోన్లు, రియల్ టైం డాటాను సమర్థవంతంగా వినియోగిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. రెవెన్యూ శాఖలో చాలా సమస్యలున్నాయి. వీటన్నింటికి పరిష్కారం చూపాలి. రాత్రింబవళ్లు పనిచేయాల్సిన అవసరం లేదు. స్మార్ట్ వర్క్ చేయండి. టెక్నాలజీని వాడండి కచ్చితంగా ఫలితాలు వస్తాయి అని తెలిపారు.

### విజన్ 2047 లక్ష్యాల సాధనకు కృషి

ప్రజలకు ఐదేళ్ల కాలంలో ఏం చేయాలి అని మాత్రమే కాదు... భవిష్యత్ అవసరా లను గుర్తించి విజన్ 2047ను తీసువచ్చాం. ఇందులో పేర్కొన్న 10 లక్ష్యాలను సాధిం చేందుకు అధికారులు కృషిచేయాలి. అన్ని కార్యక్రమాలకు డబ్బుతోనే కాదు... కొత్త ఆలోచనలతో కొత్త మార్గాల్లో ప్రయాణం చేయాలి. మంచి చేయాలనే తపన, ఆలోచన ఉంటే చాలా అంశాల్లో ప్రజలకు మేలు చేయవచ్చు. 2025 సంవత్సరం ఆ తరహా ఆలో చనలకు వేదిక కావాలని కోరుకుంటున్నా. 2025 గేమ్ చేంజర్‌లో కీలకం కావాలి. అతిపెద్ద మార్పుకు ఈ ఏడాదిలో నాంది పడాలి. రూ.80 వేల కోట్లతో గోదావరి నీళ్లు బనకచర్లకు సాధ్యమా అని అడుగుతున్నారు. అర్థికంగా అతి పెద్ద ప్రాజెక్ట్.. అయినా సరే దీన్ని చేపట్టాలి. ఇది రాష్ట్ర దశ దిశ మారుస్తుంది. ఇప్పుడు చేపట్టకపోతే ఈ ప్రాజెక్టును ఇక ఎప్పటికీ చేపట్టలేం. ఇవన్నీ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పులు తెచ్చే కార్యక్రమా లు అని తెలిపారు.

### మార్పు, వేగం, పాలనలో కొత్త పుంతలు

నేను మీ నుంచి వినూత్న ఆలోచనలు కోరుకుంటున్నా. 1995లో మా దగ్గర డబ్బు లేదు. కానీ ఆలోచనలతో మార్పు తెచ్చాం. అధికారులు సరికొత్త ఆలోచనలతో పనిచేస్తే ఫలితాలు వస్తాయి. కలిసి సమష్టిగా, వేగంగా అడుగులు వేద్దాం. మనం ఎంత వేగంగా, సమర్థవంతంగా పనిచేస్తే అంత త్వరగా ఫలితాలు వస్తాయి. ఈ సందర్భంగా పాలనా అంశాలపై అధికారులు కొందరు తమ అభిప్రాయాలు చెప్పారు. అతి పెద్ద పెట్టుబడులు పెట్టే సంస్థల కార్యకలాపాలు వేగంగా కార్యరూపం దాల్చడం కోసం ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. ఈ సూచనను సీఎం స్వాగతించారు. అలాగే ఆయా శాఖలకు సంబంధం ఉన్న పెద్ద పెద్ద సంస్థలు సీఎస్ఆర్ కోసం నిధులు ఖర్చు చేస్తాయని... వాటిని ఒక గొడుగుకిందకు తెచ్చి మంచి ఫలితాలు వచ్చేలా వాటిని ఖర్చు చేసేలా చూడాలని సూచించారు. దీనికి కూడా సీఎం అంగీకారం తెలిపారు. 2025 మార్పునకు, వేగానికి, పాలనను కొత్త పుంతలు తొక్కించ డానికి, ప్రజల సంతృప్తిని పెంచడానికి వేదిక కావాలి. ఆ దిశగా అన్ని స్థాయిల్లో సిబ్బం ది, అధికారులు, పనిచేయాలని సూచించారు.

## అమరావతిలో పనులకు టెండర్ల ఆహ్వానం

- రూ.2,300 కోట్లతో పలుజోన్లలో నిర్మాణాలు
- జనవరి 22 తుది గడువుగా ప్రభుత్వం నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా సీఆర్‌డీఏ ముందుకు వెళుతోంది. అందులో భాగంగా అమరావతి లో పలు నిర్మాణ పనులకు ఏపీ సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) టెండర్లను పిలిచింది. రూ.2,300 కోట్లకు బుధవారం టెండర్లను ఆహ్వానించిం ది. సీఆర్‌డీఏ ద్వారా రూ.1470 కోట్లు, ఏడీసీ ద్వారా రూ.852 కోట్లతో వివిధ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచాయి. టెండర్లు ఫైనలైజ్ అయ్యాక పలు జోన్లలో రహదారులు, తాగునీటి సరఫరా, పవర్ తదితర ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు చేపట్టనున్నారు. అలాగే మరికొన్ని జోన్లలో నీరుకొండ రిజర్వాయర్‌కు సంబంధించి బ్యాలెన్స్ ఫ్లడ్ మిటిగేషన్ నిర్మాణ పనులకు సైతం టెండర్లను పిలిచాయి. అయితే ఈ టెండర్లు వేసేందుకు తుది గడువు జనవరి 22గా ప్రభుత్వం నిర్ణయించింది. సంక్రాంతి వరకు సుమారు రూ.31 వేల కోట్ల మేర నిర్మాణాలకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది.





### రూ.24 కోట్ల సీఎంఆర్ఎఫ్

## నిధుల విడుదల

- నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం
- 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం

అమరావతి, (చైతన్యరథం): నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ధి చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. దీంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ధి కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. 9,123 మంది మొత్తం మీద ప్రయోజనం పొందినట్లయ్యింది.

### 20 నుండి సీఎం బృందం

## దావోస్ పర్యటన

- 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2025' సదస్సుకు హాజరు
- ప్రపంచ ఆర్థిక వేదికపై మంత్రి లోకేశ్ ప్రెజెంటేషన్

అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం జనవరి 20 నుంచి నాలుగు రోజుల పాటు దావోస్లో పర్యటించనుంది. స్విట్జర్లాండ్లోని దావోస్లో నాలుగు రోజుల పాటు జరుగనున్న 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2025' సదస్సుకు సీఎం నేతృత్వంలోని ఏపీ బృందం హాజరవుతుంది. ఈ మేరకు ఏపీ నుంచి సదస్సుకు ప్రతినిధుల బృందం పాల్గొనేందుకు అవసరమైన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. జనవరి 20 నుంచి 24 వరకు జరగనున్న సదస్సుకు సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, పలువురు అధికారులు హాజరు కానున్నారు. సీఎం బృందంతో పాటు పరిశ్రమలు, ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు అధికారులు కూడా దావోస్ సదస్సుకు వెళతారు. రాష్ట్రంలోని వనరులు, పెట్టుబడి అవకాశాలను సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రపంచ ఆర్థిక వేదికలో వివరిస్తారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, స్మార్ట్ సిటీస్, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు చేపట్టేందుకు ఏపీలో ఉన్న అవకాశాలను వివరించేలా దావోస్ పర్యటన సాగనుంది. 'షేపింగ్‌ది ఇంటెలిజెంట్ ఏజ్ అనే థీమ్తో దావోస్‌లో ఏపీ ప్రభుత్వం ప్రదర్శన ఏర్పాటు చేస్తుంది.

# 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం

- కూటమికి చారిత్రక విజయం కట్టబెట్టారు
- ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం
- ఐదేళ్ల జగన్‌రెడ్డి విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం
- నేరాలు, ఘోరాలకు కేరాఫ్ గత వైసీపీ పాలన
- చిక్కుముడులు విప్పుకుంటూ ముందుకువెళుతున్నాం
- రాజకీయ కక్షలు ఉండవు..తప్పు చేస్తే వదిలేదు
- ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా
- సూపర్-6 హామీలు కచ్చితంగా అమలు చేస్తాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని కీలక వ్యాఖ్య లు చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కూట మి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎంతో భరోసా కలిగింది. జగన్ అరాచక విధానాల తో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారు. అమరావతి, పోలవరం, ఇతర సాగునీటి ప్రాజెక్టులను సమస్యల వలయంలో నెట్టివెళ్లాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీ వెళుతూ కేంద్రం నుంచి నిధులు తేవడంతో పాటు సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించుకున్నాం. ఉన్మాదంతో సోషల్ మీడియా లో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని కట్టడి చేస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకు వెళుతున్నాం. జగన్‌రెడ్డి ప్రభుత్వ తప్పిదాలు రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయి. వాటిని సరిచేసేందుకు ఈ ఆరు నెలల పాటు కసరత్తు చేశాం. గత ఐదేళ్లపాలన నేరాలు ఘోరాలకు అడ్రస్‌గా మారింది. కూటమి ప్రభుత్వం రాగానే శాంతి భద్రతలను సక్రమంగా అమలు చేస్తూ నేరాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

### విధ్వంసాన్ని సరిదిద్దుతూ ముందుకెళుతున్నాం

మా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే మేం పాలన సాగిస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక విజ యం సాధించింది. రాష్ట్రంలో ప్రజానీకంతో పాటు వివిధ పార్టీల నాయకులు గత ప్రభు త్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మేము వచ్చాక ఆరు నెలల్లో ప్రజలకు ఒక నమ్మకం కలిగింది. వారి భవిష్యత్‌పై నమ్మకం కలిగేలా మేం పనిచేస్తున్నాం. ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణానికి జగన్ అనేక చిక్కుముడులు వేశాడు. వాటిని విప్పుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ వెళుతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు టెక్నికల్ కమి టీ ఫీజిబిలిటీ రిపోర్ట్ ఇచ్చింది. కేంద్రం నుంచి నిధులు రాబట్టి త్వరలో పోలవరం ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం. ప్రజలు కూటమి ప్రభు త్వం పై చాలా నమ్మకం పెట్టుకున్నారు. ఆ నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తాం. నేను ఎప్పు డూ రాజకీయ కక్షలు తీర్చుకోను. తప్పు చేసిన వారిని మాత్రం వదిలేది ప్రసక్తి లేదు. ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని వ్యాఖ్యానించారు.

### ఆరు నెలల్లోనే వేలకోట్ల పెట్టుబడులు

1995లో సీఎంగా నా పనితీరు చూశారు. ఇక ముందు కూడా నాటి సీఎంను చూస్తారు. సోషల్ మీడియాలో ఇదివరకు లాగా ఇష్టమొచ్చినట్టు అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయి. సెకీ ఒప్పందం మాకు లడ్డూలా దొరికిన విషయం వాస్తవమే. చట్టం ప్రకరామే ముందుకువెళతాం. రికార్డులను పరిశీలించి చర్యలు తీసు కుంటాం. 2004లో నన్ను ఎవరూ ఓడించలేదు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయాం. ఈసారి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను నాతో పాటే తీసుకెళతాను. ఆరు నెలల్లో వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఇన్ని వేల కోట్ల పెట్టుబడులు రాలేదు. జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలైన సీపీఎస్ రద్దు, మద్య నిషేధం అమలు చేస్తామని అబద్ధాలు చెప్పాడు. అధికారంలోకి వచ్చాక నాకు తెలియదు..ఇంత ఖర్చు అవుతుందనుకోలేదు అంటూ మాట మార్చారు. ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయ లేదు. మేము మాత్రం ఇచ్చిన సూపర్ 6 హామీలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# సీఎస్ విజయానంద్‌కు శుభాకాంక్షల వెల్లువ





అమరావతి(చైతన్యరథం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, వివిధ శాఖాధిపతులు, సచివాలయం, ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, కాంతిలాల్ దండే, జయలక్ష్మి, సునీత, శశిభూషణ్ కుమార్, కార్యదర్శులు, కలక్టర్లు, జేసీలు, వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగులు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్, ఏపీ ఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.













చైతన్యరథం



# చంద్రబాబుకు టీటీడీ డైరీ ఆందజేసిన ఈవో శ్యామలరావు

## ఆశీర్వదించిన అర్చకులు




మంగళగిరి, (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్చకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ క్యాలెండర్ డైరీ, స్వామి వారి చిత్రపటాన్ని ఈఓ శ్యామలరావు ఆయనకు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం ఆయనకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# సమస్యలు పరిష్కరిస్తా

## వినతులపై చంద్రబాబు స్పందన





మంగళగిరి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో సాయంత్రం వరకూ ఫోటోలు దిగారు. పలువురు దివ్యాంగులు, బాధితులు సమస్యలు వివరించి వినతి పత్రాలు అందించగా వాటిని స్వీకరించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



















# అమ్మవారి సన్నిధిలో సీఎం చంద్రబాబు

## ప్రజలకు శుభాశీస్సులివ్వాలని ప్రార్థన





విజయవాడ(చైతన్యరథం): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను ఏపీ సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. అంతకు ముందు అర్చకులు, సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి జగన్మాతను దర్శించుకుంటున్నారు. దర్శనానంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు వివరించారు. ఈ ఏడాది అన్నింటా శుభం జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చంద్రబాబు చెప్పారు.









# వెల్లివిరిసిన వాత్సల్యం

- నిదానంగా నిబ్బరంగా.. నిండుదనం మెండుగా
- రోజంతా అలుపెరుగని నిరంతరాయ పయనం
- కొత్త ఏడాది తొలిరోజు చంద్రబాబు గమనం





మంగళగిరి, (చైతన్యరథం) : ఆయనలో వాత్సల్యం వెల్లివిరిసింది. అభిమానం తొంగి చూసింది. ఆప్యాయత పలకరించింది. అధికారం అభయమిచ్చింది. అభిమానులకు కార్యకర్తలకు అవధుల్లేని ఆనందాన్నిచ్చింది. సిబ్బందికి సంతోషం కలిగించింది. కొత్త సంవత్సరం ప్రారంభం వేళ ముఖ్యమంత్రి చంద్రబాబులో ఉదయం నుండి రాత్రి వరకు గడిపిన అనుక్షణం కనిపించిన అనుభూతులివి. ప్రతి సంవత్సరం సంక్రాంతికి కుప్పం, ఉగాదికి అధికార నివాసం, ఆంగ్ల సంవత్సరాదికి పార్టీ కార్యాలయంలో గడపడం. ఇది ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనుసరిస్తున్న నియమావళి. తప్పని సరి పరిస్థితుల్లో తప్ప ఆది నుండి ఆయన పాటిస్తున్న నిబంధనావళి. ఆ మూడు సందర్భాల్లోనూ పార్టీ శ్రేణులకు, ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండడం.. కొత్తదనాన్ని చవిచూడడం ఆనవాయితీగా పెట్టుకున్న చంద్రబాబు ఈ ఏడాది ఆరంభం వేళ కూడా ఆదే ఒరవడి సాగించారు. బుధవారం ఉదయం ఆయన తాడేపల్లిలోని నివాసంలో అగ్రనేతలు, ఉన్నతాధికారుల నుండి శుభాకాంక్షలందు కోవడంతో ఆయనలో ఉత్సాహం తొణికిసలాడింది. అంతకుముందు ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు. టీటీడీ ఈవో శ్యామలరావు శ్రీవారి ప్రసాదాలను అందించారు. మధ్యలో పేదలను ఆదుకునే సీఎం సహాయ నిధికి 24 కోట్ల రూపాయలు విడుదల చేసే ఫైలుపై ఈ ఏడాది తొలి సంతకం. ఎంత ఉపశమనం. ఎంత ఆనందం. పేదలకు సహాయాన్నందించే ఫైల్‌పై సంతకం. తరువాత కొంత సేపు టీటీడీ పరిస్థితులపై ఉన్నతాధికారులతో చర్చలు ఐపోగానే బయలుదేరి ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వచనాలు, ప్రసాదాల స్వీకరణ తరువాత ఈవోతో ఆలయ స్థితి గతులపై ఆరా, అభివృద్ధిపై చర్చ. అక్కడ నుండి నేరుగా మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయం చేరుకున్నారు. టీడీ జనార్ధన్ తదితర సీనియర్ నాయకులతో స్థూలంగా చర్చలు, అనంతరం మీడియాతో సమావేశం. అడుగుతున్న ప్రశ్నలకు సావధానంగా సమాధానాలు, గత ప్రభుత్వ హయాంలో ప్రజలకూ మాకేకాదు కాదు మీరూ బాధితులే కదా అంటూ క్షేమదాయక ముచ్చట్లు. ఎదురు చూస్తున్న కేంద్ర కార్యాలయ సిబ్బందితో కొంతసేపైనా గడపాలనే తపన. సమయం మించిపోయిందని సీనియర్లు, సెక్యూరిటీ అధికారులు, ఆంతరంగికులు ఒకటే నస..నస.. అయినా ఆయన మాత్రం సిబ్బంది వైపే మొగ్గు చూపారు. వెనుక ద్వారం నుండి మీటింగ్ హాల్లోకి హడావుడి లేకుండా వచ్చేశారు. తాను ముఖ్యమంత్రిననే భావన వదిలేశారు. సిబ్బందితో మాట్లాడడం మొదలెట్టారు. తండ్రి బిడ్డలతో మాట్లాడినట్లే.. పెద్దాయన అయిన వాళ్లను బుజ్జగిస్తున్నట్లే సాగింది. సమయం మించిపోయింది మళ్లీ మాట్లాడుకుందాం. కానీ అందరం ఫోటోలు తీసుకుందాం అంటూ ఒక్కొక్కరినీ మొత్తం మీద అందరినీ పిలిచి భుజంపై చేతులు వేసి మరీ ఫోటో తీయించారు. ఒకరా ఇద్దరా దాదాపై రెండు వందల మంది దాకా సాగింది ఫోటో షూట్. మధ్యలో పిల్లలు కలిగిన తల్లిదండ్రుల విన్నపాలు రావడంతో విసుగు లేకుండా ఆ పిల్లలను ఎత్తు కోవడం. ముద్దాడడం.. ముద్దాడించుకోవడం. ఈయన మన ముఖ్యమంత్రి చంద్రబాబేనా అనుకునేలోపు మరొకరూ మరొకరూ అలావందలాది మందిని విసుగులేకుండా కార్యక్రమాన్ని సాగించారు. తరువాత కిందకొచ్చి అక్కడ చేరిన వికలాంగులు, బాధితుల నుండి దరఖాస్తుల స్వీకరణ వారికి ఓదార్పు ఉపశమనం కలిగించి మళ్లీ ఎదురుపడ్డ మీడియాకు సావధానంగా సమాధానాలివ్వడం కొనసాగింది. అక్కడ నుండి సమయం చూసుకుని సచివాలయానికి పయనం. అక్కడ ఉన్నతాధికారులతో వివిధ శాఖల పనితీరు ప్రణాళికలపై గంటల తరబడి సమీక్ష. తరువాత ఎమ్మెల్యేలతో చీకటి పడిందన్న ఆలోచనే లేని కాలంతోను సాగిందా గమనం. కానీ ఎక్కడా ముఖంలో అలుపు లేదు. అసహనం అసలే లేదు. అది ఎంతదాకా అంటే.. అడిగాడని అభిమాని గుండెపై సంతకం చేసే దాకా...!

## ఒంగోలులో నూతన సంవత్సర వేడుకలు

### పాల్గొన్న టీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ



ఒంగోలు(చైతన్యరథం): ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవా రం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నలు మూలల నుంచి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీని పార్టీ శ్రేణులు పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ 2025లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, పం చాయతీరాజ్ ఉద్యోగులు, టీచర్ సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటి సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు, యువత, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇక స్వర్ణ యుగమే

### కూటమి కృషి విప్ వేపాడ




అమరావతి, (చైతన్యరథం): నిరుద్యోగులకు 2025 స్వర్ణ యుగం కావాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అని విప్ వేపాడ చిరంజీవి రావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీపై పెట్టారు. ఎస్సీ వర్గీకరణ డీఎస్సీ నోటిఫికేషన్ రావడానికి ఆలస్యం అవుతుంది అని తెలిపారు. జనవరి చివరలో కానీ, ఫిబ్రవరి మొదటిలో కానీ డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుంది. రానున్న జూన్ నెలకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి విధులలోకి పంపించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉంది అని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. .అని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కానిస్టేబుల్ పోస్టుల భర్తీని వేగవంతం చేసింది. 2025 లో ఏపీపీఎస్సీ ద్వారా ప్రతి నెలలో పరీక్షలు నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అని చెప్పారు. ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా సుమారు 20 నోటిఫికేషన్లు వచ్చాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పాము. కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు. రాష్ట్రంలో 820 ఉద్యోగాల భర్తీకి ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిందని తెలిపారు. ఈ ఏడాదిలో సమయం వృథా చేయకుండా నిరుద్యోగులకు చదువుకుంటే ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడతారు అని చెప్పారు. ఉపాధ్యాయుల్లో నాణ్యతను పెంచాలని లక్ష్యంతో మంత్రి లోకేష్ ముందుకు వెళ్తున్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారు అని పేర్కొన్నారు. కూటమి ఉద్యోగ అనుకూల ప్రభుత్వమని అన్నారు.

## గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీకి రెండో స్థానం

- పవన్ సారథ్యంలో ఆరు నెలల్లోనే పురోగతి
- జగన్‌రెడ్డి పాలనలో 24వ స్థానంలో రాష్ట్రం
- 2,56,138 శిక్షణ, సమావేశాల నిర్వహణ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం కూటమి వచ్చాక పవన్‌కళ్యాణ్ సార థ్యంలో తొలి ఆరు నెలల్లోనే పురోగతి సాధించి ఈ ఘనత అందుకుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి ఆర్‌జీఎస్‌ఏ ద్వారా రికార్డ్ స్థాయిలో శిక్షణ జరిగింది. రాష్ట్రంలో మొత్తం 2,56,138 శిక్షణా సమావేశాలు నిర్వహించి ఈ ఘనత సాధించింది. బిహార్ 2,63, 623 శిక్షణలతో మొదటి స్థానంలో నిలిచింది. శిక్షణా లక్ష్యాన్ని పూర్తి చేసిన విభాగంలో మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ (85.35%), మొదటి రెండు స్థానాల్లో హిమాచల్ ప్రదేశ్, కేరళ నిలిచాయి. గత ప్రభుత్వం ఆర్‌జీఎస్‌ఏ అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రానికి నిధులు దక్కలేదు. దాని ప్రభావం వల్లే ఈ అంశాల్లో రాష్ట్రం వెనుకబడింది. కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతో నిధులు వచ్చాయి. ఇప్పటికే రూ.41.71 కోట్ల ఆర్‌జీఎస్‌ఏ నిధులలో రూ.37.62 కోట్ల వ్యయం చేశారు.



# విధ్వంసకారి.. ఆర్థిక ఉగ్రవాది!

- పెట్టుబడిదారులను తరిమేసి.. ప్రాజెక్టులను అడ్డుకుని..
- అవినీతి, అక్రమాలతో రాష్ట్ర సంపదకు గండి కొట్టాడు
- జగన్ అండ్ కో దోపిడీతో కుప్పకూలిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

ఒక్క ఛాన్స్ అంటూ అబద్ధాలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు ఆర్థిక ఉగ్రవాదిలా విధ్వంసం సృష్టించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాడు. అన్ని వ్యవస్థలను నాశనం చేసి కనీవినీ ఎరుగని రీతిలో దోపిడీ చేశారు. ప్రతి శాఖలోనూ ఆర్థిక అరాచకం చేసి దేనికీ సరైన లెక్కలు, జమా ఖర్చులు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం అంకెల గారడీతోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా తప్పుదారి పట్టించింది. అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో రాష్ట్ర పరిస్థితి 20 ఏళ్లు వెనక్కి నెట్టి ఏపీని నిండా ముంచాడు. అక్కసుతో రాజధాని అమరావతిని, ఏపీ జీవనాడి పోలవరాన్ని పాడు బెట్టాడు. విద్యుత్ బకాయిలు పెట్టి ఓపెన్ మార్కెట్లో విద్యుత్ కొని విద్యుత్ శాఖను రూ.1.29 లక్షల కోట్ల నష్టంలోకి నెట్టేశాడు. రాష్ట్ర ప్రజల భూములు దోచుకోవడానికి 22ఏ తీసుకొచ్చాడు. సంపద సృష్టించే ప్రాజెక్టులు ఆపేసి పెట్టుబడులు పెట్టే వారిని తరిమేశాడు. రాష్ట్ర విభజనతో జరిగిన నష్టం కంటే జగన్ విధ్వంసకర పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందన్నది జగమెరిగిన వాస్తవం. జగన్‌రెడ్డి సాగించిన అరాచక పాలన పాలకుల ఎంపిక విషయంలో ప్రజలకు మేలుకొలువు అనుకోవచ్చు. బడ్జెట్ పెట్టడానికి వీలులేని విధంగా ఆర్థిక పరిస్థితిని దిగజార్చి ఆరు నెలలు తిరక్కుండానే కూటమి ప్రభుత్వంపై తన విష పత్రికతో ప్రతిరోజూ విషం చిమ్మడం జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసిన జగన్‌రెడ్డి పాలసీలు

వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, అధికార దుర్వినియోగంతో ఎక్సైజ్ శాఖ విమర్శల పాలవడమే గాక ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బ తీసింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ఖజానాకు రూ.18,860 కోట్ల నష్టం జరిగింది. ఈ రోజుల్లో రోడ్డు పక్క చిన్న బడ్డీ కొట్టులో సైతం డిజిటల్ పేమెంట్ తీసుకుంటుంటే ప్రభుత్వ మద్యం అమ్మకాలలో మాత్రం ఆన్‌లైన్ లావాదేవీలు లేకుండా తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించడానికే అన్నట్లు కేవలం నగదు రూపంలోనే వసూలు చేసింది. శాండ్ పాలసీతో ఇసుకాసురులు సహజ వనరులను దోచుకుని నిర్మాణ రంగాన్ని పూర్తిగా నాశనం చేయడంతో పాటుగా రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన శాండ్ పాలసీని కొనసాగించిన తెలంగాణ 2019-24 మధ్య రూ.3,810.12 కోట్లు ఆదాయం పొందితే..అదే సమయంలో రాష్ట్ర ఆదాయం కేవలం రూ.1,739 కోట్లు.

## ఐదేళ్లలో పడిపోయిన రాబడి - భారీగా తగ్గిన మూలధన వ్యయం

2014-19లో ఏపీ తెలంగాణల మధ్య ఆదాయ వ్యత్యాసం రూ.4,770 కోట్లుగా ఉంటే 2019-24లో జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆదాయ వ్యత్యాసం రూ.42,719 కోట్లకు చేరింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్ట విధానాలతో రాబడి లేక ఏపీ రూ.18,860.51 కోట్లు నష్టపోయింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59% ఖర్చు చేస్తే 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22% ఖర్చు చేసింది. వైసీపీ హయాంలో మూలధన వ్యయం 60% తగ్గింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం 5 నెలల్లోనే రూ.12,367 కోట్ల జగన్ రెడ్డి ప్రభుత్వ అప్పులను క్లియర్ చేసింది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకుందనడానికి, కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కల్పించడానికి నిదర్శనం.

## ఎనర్జీ సెక్టార్ అప్పులు 2014-2019, 2019-2024

సబ్సిడీ బకాయిలు 31 మే 2019 నాటికి రూ.3,679 కోట్లు ఉండగా గత ఐదేళ్లలో విపరీతంగా పెరిగిపోయి 2024 జూన్ 12 నాటికి రూ.14,580 కోట్లకు చేరాయి. అదే విధంగా ప్రభుత్వ శాఖ బకాయిలు దాదాపు మూడు రెట్లు పెరిగి రూ.5,419 కోట్ల నుంచి రూ.15,794 కోట్లకు చేరాయి. డిస్కమ్‌లు విద్యుత్ డ్యూటీ అడ్వాన్స్‌లను ప్రభు త్వానికి చెల్లించే విధానం 2019కి ముందు లేదు. విద్యుత్ డ్యూటీ అడ్వాన్స్‌ల కింద డిస్కమ్‌లు జగన్ ప్రభుత్వానికి రూ.3,255 కోట్లు చెల్లించినప్పటికీ వైసీపీ ప్రభుత్వ మొత్తం విద్యుత్ రంగ అప్పులు 2024 జూన్ 12 నాటికి రూ.34,267.17 కోట్లు. విద్యుత్ సబ్సిడీని చెల్లించకపోగా డిస్కమ్‌లు మార్కెట్ల నుంచి అప్పులు తీసుకునే దుస్థితికి దిగజార్చింది జగన్ ప్రభుత్వం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నవంబర్ 14 వరకు గత ప్రభుత్వం విడుదల చేసిన విద్యుత్ సబ్సిడీ రూ.6,416 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం 2024-25లో రూ.8,394 కోట్ల విద్యుత్ సబ్సిడీని కూటమి ప్రభుత్వం ఇప్పటికే చెల్లించింది. ఇది గత ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం కంటే రూ.1,977 కోట్లు ఎక్కువ.



## అన్ని శాఖల నిధులనూ దారి మళ్లించిన జగన్‌రెడ్డి

జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా కూటమి ప్రభుత్వంపై రూ .9,74,556 కోట్లు అప్పుల భారం పడింది. ఏడాదికి చెల్లించాల్సిన అసలు, వడ్డీ కలిపి రూ.71,881 కోట్లు. ఇవికాక పెండింగ్ బిల్లులు మరో రూ.1.35 లక్షల కోట్లు. రూ.80,914 కోట్ల పబ్లిక్ ఖాతా అప్పులలో ఉద్యోగుల బకాయిలు రూ.16,771 కోట్లు, సీపీఎస్ రూ.1,307 కోట్లు, స్థానిక సంస్థల నిధులు రూ.11,708 కోట్లు మొదలైనవి ఉన్నాయి. ఈ నిధులకు సంరక్షణగా ఉండాల్సింది పోయి వైసీపీ ప్రభుత్వమే ఈ నిధులను కూడా పక్కదారి పట్టించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఏపీఎస్‌ఎఫ్ ఎస్)ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా (ఎన్‌బీఎఫ్‌సీ), ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌డీసీ)ని మరొక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసి ప్రోటో కాల్ పాటించకుండా ప్రభుత్వ ఖర్చుల కోసం స్థానిక సంస్థల నిధులను మళ్లించింది. ఏపీ మారిటైమ్ బోర్డ్, స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మొదలైన 33 వివిధ సంస్థలు, సొసైటీలు మరియు కంపెనీల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర సొంత నిధులు మొత్తం రూ.4,738 కోట్లు ఏపీఎస్‌ఎఫ్‌ఎస్‌కు మళ్లిం చారు. దీనివల్ల ఆ సంస్థలకు నిధులు లేక వాటి కార్యకలాపాలు కుంటుపడ్డాయి.

**వివిధ విభాగాలలో టీడీపీ ప్రభుత్వ మూలధన వ్యయం, వైసీపీ ప్రభుత్వ మూలధన వ్యయంలో వ్యత్యాసం కోట్లలో...**

| క్ర. సంఖ్య | విభాగం | 2014-19 | 2019-24 | తేడా |
|---|---|---|---|---|
| 1 | జల వనరులు | 47,838 | 20,752 | 27,086 |
| 2 | ట్రాన్స్‌పోర్ట్, రోడ్లు, బిల్డింగులు | 8,868 | 1,357 | 7,511 |
| 3 | సాంఘిక సంక్షేమం | 1,045 | 405 | 640 |
| 4 | స్త్రీ,శిశు, సీనియర్ సిటిజన్స్ | 357 | 186 | 171 |
| 5 | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ | 289 | 0 | 289 |
| 6 | ఇండస్ట్రీస్, కామర్స్ | 1,142 | 965 | 176 |
| 7 | గిరిజన సంక్షేమం | 609 | 229 | 379 |
| 8 | ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్మెంట్ | 732 | 372 | 359 |
| | మొత్తం | 60,879 | 24,267 | 36,612 |

## పొదుపు మహిళలు, ఉద్యోగుల సొమ్ము మళ్లింపు, ప్రభుత్వ ఆస్తుల తాకట్టు

అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడమే గాక ఏపీఎస్‌డీసీ ద్వారా అప్పులు తీసుకో వడానికి ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రూ.1,941 కోట్లు బ్యాంకర్లకు గ్యారంటీలుగా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక సంస్థల బ్యాంకు ఖాతాలకు జమ అయిన రూ. 3,142 కోట్లు ఇవ్వకుండా స్థానిక సంస్థలకు అప్పులు పెట్టింది. అదనంగా పెండింగ్ విద్యుత్ ఛార్జీల కోసం స్థానిక సంస్థల నిధుల నుంచి రూ.2,166 కోట్లు మళ్లించి ఏపీ డిస్కమ్‌లకు చెల్లించింది. ఉద్యోగుల సొమ్ముకు సంరక్షణగా ఉండాల్సింది పోయి జగ న్‌రెడ్డి ప్రభుత్వం తన స్వంత ప్రయోజనాల కోసం ఉద్యోగుల పొదుపు సొమ్ము రూ.5,243 కోట్లు కూడా దారి మళ్లించింది. ఏపీజెన్‌కో/ఏపీట్రాన్స్‌కో/ఏపీడిస్కమ్ లకు చెందిన రూ.3,143 కోట్ల పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము దారి మళ్లించారు. చివరకు డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్నరోజుకు ఒక్క రూపాయి అభయ హస్తం సొమ్మును వదలకుండా రూ.2,100 కోట్లు దోచేశారు. అప్పుల కోసం భవిష్యత్ ఆదా యాలను సైతం తాకట్టు పెట్టిన హీన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిది. వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో బిల్లు చెల్లింపుల కోసం 5,000 కోర్టు ధిక్కార కేసులతో సహా దాదాపు 25,000 కేసులు వేయడం రాష్ట్రానికి తీరని అవమా నం. జగన్‌రెడ్డి నిర్వాకంతో 2024-25 సంవత్సరానికి రూ.1,46,909 కోట్లు లోటు లో ఉన్నట్లు తేలింది.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి చర్యలు

జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకంతో విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేలా కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజుల్లోనే అభివృద్ధి దిశగా ఆర్థిక విధానాల ను రూపొందించింది. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో వచ్చిన ఆర్థిక ఇబ్బందుల నుంచి కోలుకుని ఆర్థిక వ్యవస్థ తిరిగి పునర్నిర్మితమయ్యేలా 2024-25 బడ్జెట్ రూపొందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి 93 కేంద్ర ప్రాయోజిత పథకా లకు సంబంధించిన ఎస్‌ఎన్‌ఏ ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సి న బకాయిలు రూ.6078.16 కోట్లు పెండింగ్‌లో ఉంది. 2024 జూన్ 12 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌ల కోసం కూటమి ప్రభుత్వం రూ.6306.28 కోట్లు విడుదల చేసింది. ఎఫ్‌సీ గ్రాంట్‌లతో సహా 73 స్కీమ్‌లకు సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాలు విడుదల చేయబడ్డాయి. మార్చి 2024 నాటికి పెండింగ్‌లో ఉన్న ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు రూ.1,000 కోట్లు చెల్లించింది. అంతేకాకుండా స్థానిక సంస్థలకు కూడా రూ.1,000 కోట్లు విడుదల చేసింది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచి రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి కూటమి ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0, ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి విధానం 4.0, ప్లగ్ అండ్ ప్లేతో ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు కోసం ఏపీ పాలసీ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 వంటి కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానాలతో రాష్ట్రానికి రానున్న రూ.1,82,162 కోట్ల పెట్టుబడులతో 2.63 లక్షల మందికి ఉపా ధి అవకాశాలు కలగనున్నాయి. 2047 నాటికి రూ.35 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకుని విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా పయనిస్తున్న రాష్ట్రాన్ని చూసి జగన్ రెడ్డి ఓర్వలేక తన పార్టీ పునాది అయిన అబద్ధాలను తన విష పత్రికలో వల్లె వేస్తున్నాడు. తీరు మార్చుకోకపోతే జగన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలే తరిమికొడతారు.

- సౌజన్య బొర్రా,
అనలిస్ట్

## సీఎం హామీ ఇచ్చారు..

# కలెక్టర్ అమలు చేశారు



- ఉల్లంగుల ఏడుకొండలుకు ఎయిర్ కంప్రెషర్
- సీఎం రాకతో వెలుగొచ్చిందన్న కుటుంబసభ్యులు

నరసరావుపేట(చైతన్యరథం): యల్లమందకు చెందిన ఉల్లంగుల ఏడుకొండలు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, వ్యాపారం చేసుకునేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెంటనే అమలు చేశారు. బుధవారం ఉదయం ఏడుకొండలు ఇంటిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సందర్శించి ఎయిర్ కంప్రెషర్‌ను అందజేశారు. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఉల్లంగుల ఏడుకొండలుకు ఇంటి వద్దే పింఛను అందజేసి వారి కుటుంబసభ్యులకు స్వయంగా కాఫీ తయారు చేసి ఇచ్చారు. ఆసందర్భంగా ఏడుకొండలు కుటుంబ పరిస్థితులపై ఆరా తీసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల చెక్కును ప్రజావేదిక వద్దే ముఖ్యమంత్రి చేతులమీదుగా అప్పటికప్పుడే అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో తమ ఇంటికి వెలుగొచ్చిందని, హామీలు అమలు చేసి ఆ వెలుగు కలకాలం నిలిచేలా చేశారని ఏడుకొండలు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి మంత్రి సత్యకుమార్ లేఖ

- ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యసేవల్లో లోపాలు సరిదిద్దాలు
- సేవల నాణ్యతకు సిబ్బంది పునరంకితం కావాలి
- ఆరు నెలల అధ్యయనంతో ఫలితాలు సాధించాలి
- ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్‌కు ప్రజారోగ్యం ముఖ్యం



అమరావతి(చైతన్యరథం): నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్యులు, వైద్య సిబ్బందికి బుధవారం బహిరంగ లేఖ రాశారు. వైద్య సేవల్లో ఎదురవుతున్న లోపాలను తక్షణమే సరిచేసుకుని పనిచేయాలని అందులో పేర్కొన్నారు. తన రెండు పేజీల బహిరంగ లేఖలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రజల మనసుల్లో నెలకొన్న ఆలోచనలు, ఆందోళలను వివరించి వాటిని పరిష్కరించాలని సూచించారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వైద్యసేవల నాణ్యతను పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విడుదల చేసిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ మేరకు ఆరోగ్య, సంప న్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు వైద్యులు, ఇతర సిబ్బంది పునరంకితం కావాలని కోరారు. ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలు, ఆందోళ నలను వివరిస్తూ రోగులపై వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సహా ఇతర వైద్య సిబ్బంది వైఖరి, సకాలంలో రోగులను పరిశీలించడం, నిర్దేశిత పనివేళల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండడం, స్పెషలిస్టు.. సీనియర్ వైద్యులు నిర్దేశించిన విధంగా ఓపీ, ఐపీ సేవలను అందించడం, రోగ నిర్ధారణ పరికరాల పనితీరు, ప్రైవేట్ పరీక్షా కేంద్రా లకు రోగులను పంపడం, పరిశుభ్రత వంటి విషయాల్లో లోపాలున్నాయని మంత్రి వివ రించారు. అయినా ప్రభుత్వాసుపత్రుల్లో రోజురోజుకీ పెరుగుతున్న ఓపీ, ఐపీ రిజిస్ట్రేషన్లు వాటిపై ప్రజలకున్న నమ్మ కాన్ని వెల్లడిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రుల్లో సమస్యలను పలు మార్లు సమీక్షించి వాటి పరిష్కారా నికి స్పష్టమైన ఆదేశాలిచ్చామని మంత్రి తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రం లోని ఎన్డీయే ప్రభుత్వం వ్యవస్థీకృతం చేసిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ, క్రమాను గత సమీక్షలతో ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత మెరుగుపడటం పట్ల మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ఖర్చుతో కూడిన వైద్యం, రోగ నిర్ధారణ కోసం అనవసరమైన పరీక్షలు చేయించడం, రోగులతో వైద్యులు అతి తక్కువ సమయాన్ని గడపడం, నర్సింగ్ ఇతర సాంకేతిక సిబ్బందికి తక్కువ వేతనాల చెల్లింపు వంటి అంశాలు ప్రైవేట్ వైద్య రంగంలో నెలకొన్న వ్యాపార దృక్పథానికి అద్దం పదు తున్నాయని పేర్కొన్న ఆయన ఈ అంశాలకు సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రుల యాజ మాన్యాలు దృష్టి సారించాలని కోరారు. వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సదవగాహన, ఆర్ద్రత, నిబద్ధతలతో వ్యవహరిస్తూ వైద్యోనారాయణో హరి అన్న సూక్తికి అనుగుణంగా నడుచుకుంటూ సేవల నాణ్యతను పెంపొందించాల్సిన ఆవశ్యకతను లేఖలో ఉద్ఘాటించారు.

# అంతా తూచ్.. అది మా ఆలోచనే!

- బనచకర్ల ప్రాజెక్ట్ జగన్ ప్లానే అంటూ వైసీపీ ప్రచారం
- చంద్రబాబు కాపీ కొట్టారంటూ అంబటి అబద్ధాలు
- విజన్ డాక్యుమెంట్‌పై వైసీపీ పొంతనలేని విమర్శలు
- ఐదేళ్ల పాటు ప్రాజెక్టులను పట్టించుకోని జగన్‌రెడ్డి
- ఒక్క దానినీ పూర్తి చేయకపోగా విషప్రచారం
- కూటమి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, పనులు
- తమ ఘనతేనని చెప్పుకుంటూ నవ్వులపాలు

నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందంగా జగన్‌రెడ్డి అండ్ కో కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు, కార్యక్రమాలు తమ ఘనతేనని చెప్పుకుంటూ నవ్వులపాలవు తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి అంతకుముందు చంద్రబాబు పాలనపై విమర్శలు చేస్తూ రాష్ట్రాన్ని లూటీ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చొబెట్టినా ఇంకా అదే పంథాలో కూటమి ప్రభుత్వం ఏ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా అది మా ప్లాన్, మా విజన్, మేము చేయాలని అనుకున్నాం అంటూ మీడియా ముందుకొచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారు. జగన్‌రెడ్డి పాలనలో నీటి పారు దల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు అప్పట్లో చంద్రబాబు శ్రీకారం చుట్టిన నదుల అనుసంధానంపై సుదీర్ఘంగా మీడియా సమావేశం నిర్వహించారు. పట్టిసీమ ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే అది ఒట్టిసీమ ఉపయోగం లేదన్నారు. నిర్మించిన అనంతరం ఫలితా లు చూశాక మొఖాలు మాడ్చుకున్నారు.

### పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై తప్పుడు ప్రచారం

పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు అయితే కేసులకు భయపడి జగన్‌రెడ్డి 41.15 మీటర్లకు తగ్గించి నిధులు కావాలంటూ కేంద్రానికి సిఫార్సు చేస్తారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు ఎత్తుకు కట్టుబడి మొదటి దశలో భాగంగా 41.15 మీటర్ల వరకు పోలవరం ప్రాజెక్ట్ పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు షెడ్యూల్ ప్రకటిస్తే... పోలవరం ఎత్తు తగ్గించేస్తున్నారంటూ తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టా రు. గత టీడీపీ హయాంలో నీటి ప్రాజెక్టల కోసం రూ.68,300 కోట్లు కేటాయించి పనులు చేస్తే వైసీపీ వచ్చాక ఐదేళ్లలో రూ.22 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణ గాలికొదిలేశాడు. నీటి సంఘాల ఎన్నికలు రద్దు చేశాడు. అక్రమ ఇసుక తవ్వకాల కోసం ప్రాజెక్టుల మరమ్మతులను పట్టిం చుకోలేదు. జగన్ నిర్లక్ష్యానికి ప్రాజెక్టులు కొట్టుకుపోయి గ్రామాల్లో ఇళ్లు నేలమట్టమై ప్రాణాలు పోయినా మొద్దు నిద్రలో ఉన్నాడే తప్ప అయ్యో పాపం అని కరుణ కూడా చూపలేదు.

### విజన్ డాక్యుమెంట్‌పైనా తప్పుడు ప్రచారం

రాష్ట్ర ప్రగతి కోసం.. భావితరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రజల ముందు పెడితే దానిపైనా వైసీపీ సైకో బ్యాచ్ బురదచల్లింది. విజన్ డాక్యుమెంట్‌లో ఒక అంశమైన నదుల అనుసంధానానికి సంబంధించి తెలు గు తల్లికి జలహారతి పేరుతో గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి వివరాలను చంద్రబాబు ప్రజలకు వెల్లడించారు. ఇంతటి మహోన్నతమైన ఆలోచనతో ముందుచూపుతో వెళ్తుంటే..ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చి ఇది జగన్ విజన్.. 2019 డిసెంబర్‌లోనే గోదా వరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను మేము ప్లాన్ చేశాం.. చంద్రబాబు మా ప్లాన్ కాపీ కొట్టా డంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పడం చూస్తే ప్రజలు నవ్విపోతున్నారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. సాగునీటి రంగాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి సరైన సమయంలో పూర్తి చేయక అధికంగా ఆర్థిక భారం పడేలా చర్యలు చేపట్టిన జగన్ రెడ్డికి ఇలాంటి విజన్ ఎందుకు ఉంటుంది. విజన్ డాక్యుమెంట్‌పై నిందలు వేసిన జగన్... అందులో ఒక అం శంపై క్లియర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పగానే ఇది నా ఆలోచన... నువ్వు కాపీ కొట్టావని చిన్నపిల్లాడికి మల్లే వ్యవహరించడం వైసీపీ నేతలకే సిగ్గు సిగ్గు.

### ప్రాజెక్టులు అర్థం కాని వ్యక్తికి నీటిపారుదల శాఖ మంత్రి

2019 డిసెంబర్ 20న డీపీఆర్‌పై అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సమీక్షించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు సెలవిచ్చారు. మా విజన్‌ను చంద్రబాబు కాపీ కొట్టేశా దని తప్పుడు కూతలు కూస్తున్నాడు. నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు తన రెండున్నరేళ్ల పదవి కాలంలో పోలవరం ప్రాజెక్ట్‌కు చేసింది ఏంట్రా అంటే రెండేళ్లు కరోనా వచ్చింది..వరదలు వచ్చాయి..మూడేళ్లు కూలీలు దొరకలేదు. కట్టేంత సమయం ఎక్కడుందంటూ తప్పించుకునే సమాధానాలే చెప్పాడే తప్ప మీ ఐదేళ్ల పాలన లో ఏం చేశారయ్యా అంటే మొఖం నేలకేసుకుంటాడు. పైగా పోలవరం ప్రాజెక్ట్ పనుల గురించి ప్రశ్నిస్తే నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి ఆ ప్రాజెక్టు నాకే అర్థం కాలేదు నేను ప్రజల ఏమని సమాధానం చెప్పాలంటూ అందరి ముందు మంత్రిగా నవ్వుల పాలైనా సిగ్గులేకుండా గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ డిజైన్ చేసింది జగన్ అని చెప్పడం విడ్డూరంగా ఉంది.

### రెండేళ్లు కాదు... ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యమే

అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్‌ను రివర్స్ టెండరింగ్ పేరుతో 15 నెలల పాటు పనులు కాకుండా గద్దలా అప్పటి ముఖ్యమంత్రి జగన్ అడ్డుపడ్డాడు. ఇది కాకుండా మొదటి పర్యటనలోనే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇస్తా మని అప్పటి మంత్రి అనిల్‌కుమార్ సెలవిచ్చారు. పైగా రెండేళ్లలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని... టీడీపీని మూసేస్తారా అని సవాల్ విసిరాడు. రెండేళ్లు కాదు కదా ఐదేళ్లలో కనీసం 4 శాతం పనులు కూడా చేపట్టలేదు. ఐదు సార్లు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని ప్రకటనలు చేశారే తప్ప ప్రాజెక్టుల స్థితిగతులపై ఏనాడూ సమీక్ష నిర్వహించలేదు. కమీషన్ల కక్కుర్తితో నీటి పారుదల రంగాన్నే నిర్వీర్యం చేసి రైతుల ఉసురు తీశాడు.

### కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న నీటి రంగం

అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు జూన్ 17న మొదటగా పోలవరం పర్యటన చేశారు. వైసీపీ హయాంలో నిర్వీర్యం అయినా పనులపై సమీక్ష చేశారు. బడ్జెట్‌లో రూ.16,700 కోట్లు జలవనరుల రంగానికే కేటాయించారు. పోలవ రం పనులకు సంబంధించి రెండోసారి పర్యటన చేసి షెడ్యూల్ విడుదల చేశారు. 2026 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ విధంగానే పోలవరం పనులు వడివడిగా సాగుతున్నాయి. నదులు అనుసంధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. తెలుగు తల్లికి హారతి పేరుతో గోదా వరి బనకచర్ల ప్రాజెక్ట్‌ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా రాష్ట్ర ప్రజలకు వివరించారు. మూడు నెలల్లో డీపీఆర్ పూర్తి చేసి మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఎక్కడ ప్రజల్లో చంద్రబాబు మరింత మంచి పేరు వస్తుందో వైసీపీ బ్యాచ్ నిద్రలేచి... అది జగన్ విజన్ అంటూ తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గత ఐదేళ్లు చేసింది ఏం లేదని తెలిస్తే 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చొబెట్టారు. మళ్లీ ఇలాగే అబద్ధపు ప్రచారాలతో విజన్‌తో పనిచేస్తున్న ప్రభు త్వంపై నిందలు వేస్తే ఈసారి ఆ 11 కూడా మిగలవని జగన్ గ్రహించాలి.

- ప్రవీణ్ బోయ,
అనలిస్ట్

# తోటపల్లి పనులకు రూ.37 కోట్లు పనులు : కిమిడి కళావెంకట్రావు




చీపురుపల్లి (చైతన్యరథం): ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు తోటపల్లి కుడి, ఎడమ కాలువలను ఆధునికీకరించేందుకు రూ.37 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు వెల్లడించారు. బుధవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో కిమిడి రాంమల్లిక్ నాయుడు, త్రిమూర్తులరాజుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. 2025 మే నాటికి కాలువల్లోని వ్యర్థాలను తొలగించే పనులను పూర్తి చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కుడి కాలువ నిర్వహణ నిమిత్తం దాదాపు రూ.6 కోట్ల నుంచి రూ.7 కోట్లు వరకు వెచ్చించడానికి ప్రణాళిక తయారు చేశామన్నారు. జూన్ నాటికి చీపురుపల్లి, శ్రీకాకుళం కెనాల్ పరిధిలోని 52 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఉగాది పండగ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. నాయకులు డి.రామచంద్రుడు, జి. నాగరాజు, పి.బలరాం, ఎస్.సురేష్ కుమార్, టి. కిరణ్ కుమార్‌రాజు, సీహెచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ

వీరఘట్టం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కంబర గ్రామంలో తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయరమణి, ఏఎమ్సీ మాజీ ఛైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడుకు కూటమి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాడ నాగేశ్వరావు, మాచర్ల నందీశ్వరరావు, ముద్ద వెంకటరమణ, నడిమింటి నాగభూషణరావు, శ్రీనివాసరావు, సుదర్శన రావు, హరినారాయణ, సూర్యనారాయణ, రాజేశఖన్న, కొరికాన ఆసిరినాయుడు, బౌరోతూ సుజాత, నీలకంఠం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతికుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలి : కిడారి



పాడేరు (చైతన్యరథం): పాడేరు మండల కేంద్రంలో కిడారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అధికారులు, వివిధ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో అందరి కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలతో పాటు ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలని, కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి అభివృద్ధి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి మంచి జరగాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్‌నాయుడు, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు, దరెల సర్పంచ్ పాండు రంగస్వామి, బాకూరు సర్పంచ్ వెంకటరమణరాజు, అందిభ సర్పంచ్ సత్యనారాయణ, శోభకోటా సర్పంచ్ శశి భూషణ్‌నాయుడు, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ ఎంపీపీ దాన్నేరావు, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, మాజీ సర్పంచ్ వెంకటరావు, హుకుంపేట మండలం అధ్యక్షుడు తులసీరావు, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, దుంబ్రిగూడ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీటీసీ కొమ్మురాము, మహిళలు సత్యవతి, మహేశ్వరి ద్రౌపతి, కళావతి రాధిక, టీడీపీ నాయకులు లొట్టి త్రినాథ్, అబ్బుల్లా, సాయిరాం, రమేష్, అప్పలరాజు, త్రినాథ్, మురళి సాగర్, జగదీష్, మండ్యగురుస్వామి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు : అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): పట్టణంలో ఎక్కడ ఆక్రమణలు జరిగినట్లు ఫిర్యాదు వచ్చినా తక్షణం పరిశీలించి తొలగించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, తహసీల్దార్ దిలీప్ చక్రవర్తిలకు ఆదేశించారు. మంగళవారం జడ్పీ రోడ్డు, భవానీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించాలని, అవసరమైతే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాల సాయంతో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. రూ.1.82 కోట్ల అంచనాతో నిర్మాణమవుతున్న భవానీనగర్ పనులను పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్, డీఈఈ పి.సుధా కర్‌లతో కలిసి పరిశీలించారు. పాత జాతీయ రహదారి ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు తొలగించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బగాది శేషగిరి, పినకాన అజయ్ కుమార్, ఎల్ఎల్ నాయుడు, హనుమంతు రామకృష్ణ, లవకుమార్, రాము, దోని బుజ్జి, కామేసు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు క్యాలెండర్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో డి.వరప్రసాద్, జీఎం ఎస్.జగదీష్, బసవలింగం, ఏజీఎంలు భాస్కరరావు, బి.దశరథరావు, టెక్కలి, నరసన్నపేట బ్యాంకు మేనేజర్లు దినమణి, ఇప్పిలి సీతారాం పాల్గొన్నారు.

రెండు కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దతామరా పల్లి-తూముకొండ ఆర్అండ్‌బీ మార్గంలోని నౌగాం, దిమ్మిడి జోల వద్ద కల్వర్టుల నిర్మాణానికి మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ జామి సుధాకర్, ఈఈ సత్యన్నారాయణ, డీఈఈ రవికాంత్, ఏఈ ఎన్ఎల్ నాయుడు, నాయకులు పి.అజయ్ కుమార్, పి.చంద్రశేఖర్, దాసునాయుడు, లక్ష్మణరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

● హర్షం వ్యక్తం చేసిన పార్టీ నేతలు




విజయనగరం (చైతన్యరథం): జిల్లాలో గత నవంబరు 26న ప్రారంభించిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. వాటిని పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున విలేకరులకు వెల్లడించారు. 'పార్టీ సభ్యత్వ నమోదు తుది గడువును అధిష్టానం ఇంకా ప్రకటించనందున జిల్లాలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్ణయించాం. పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. ఈ నెల తొలి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో కష్టపడే వారికి అవకాశం ఇవ్వాలి. ఇందుకు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక పింఛన్ల మొత్తాన్ని పెంచారు. వీటితో పాటు పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నాం.'అని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, బేబినాయన, అదితి గజపతిరాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి పి.రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం : నిమ్మక




విజయనగరం (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఆశావహ మండలం భామినిని అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భామిని మండలం అభివృద్ధికి రూ.1.5 కోట్లు ప్రోత్సాహం ప్రకటించడం గర్వకారణమన్నారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ఈనెల 5వ తేదీలోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏనీమియా రోగ నివారణకు క్షేత్రస్థాయిలో ఉన్న మహిళా పోలీసులు కృష చేయాలన్నారు. ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, తహసీల్దార్ అప్పారావు, ఎంపీడీవో చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అగ్రస్థానంలో ఉండాలి : కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా రణస్థలంలో ఉన్న శ్రీకృష్ణ మందిరాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సతీసమేతంగా దర్శించుకున్నారు. గోశాలలో గోవులకు సేవ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేశ ప్రజలందరూ ఆనందంగా సంతోషంగా కుటుంబాలతో జీవనం గడపాలనేది ఎన్డీయే ప్రభుత్వ పాలన విధానమని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వస్తున్నాయని అందరికీ ఉపాధి లభిస్తుందని ఆయన చెప్పారు. ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధి సాధించేదిశగా ప్రభుత్వం చేయూతనిస్తుందని పేర్కొన్నారు.

## బొకేలు... శాలువాలకి బదులుగా కూరగాయలు



శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి కూడా బుధవారం పండగ వాతావరణం వచ్చింది. మారుమూల గ్రామమైన నిమ్మాడలో కొత్త సంవత్సరం శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. దీనికి కారణం నిమ్మాడ రాజకీయ నేపథ్యం ఉన్న కింజరాపు కుటుంభం స్వగ్రామం కావడమే. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల స్వస్థలం కావడంతో బుధవారం నిమ్మాడలో సందడి నెలకొంది. తమను కలిసేందుకు వచ్చిన వారి కోసం బుధవారం తన బాబాయి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అయిన అచ్చెన్నాయుడుతో కలిసి రామ్మోహన్‌నాయుడు నిమ్మాడలోనే అందుబాటులో ఉన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులిద్దరికి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, కార్యకర్తలు, అభిమానులు నిమ్మాడకు భారీగా తరలివచ్చారు. అయితే నూతన సంవత్సర వేడుకలను మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెంనాయుడు నిమ్మాడలో వినూత్నంగా మంచి సందేశాన్ని ఇచ్చేలా జరుపుకొన్నారు. తమను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారి నుంచి పూలు, పూలబొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలు, పెన్నులు, మొక్కలు, కూరగాయలు మాత్రమే మంత్రులు స్వీకరించారు. కేవలం అలాంటివి మాత్రమే స్వీకరించటం వల్ల వాటికి పునర్వినియోగానికి అవకాశం ఉండటంతో పాటు, పర్యావరణానికి హాని ఉండదన్నది మంత్రుల భావన. అలా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, కూరగాయలు విద్యార్థులు చదువుకోడానికి, పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగపడతాయన్నది వారి ఆలోచన. అందుకే కొత్త సంవత్సరం సందర్భంగా తమను కలిసేందుకు వచ్చేవారెవరైన తెస్తే పేద విద్యార్థులకు పనికి వచ్చే నోట్ పుస్తకాలు, పెన్నులు తెండి కానీ బొకేలు, శాలువాలు వంటివి తేవొద్దని మంత్రి అచ్చెన్నాయుడు రెండురోజుల ముందే పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మంత్రి అచ్చెన్నాయుడు పిలుపుకు ప్రజల నుండి మంచి స్పందనే లభించింది. మంత్రులను కలిసేందుకు వచ్చిన అధికారులు, ప్రముఖులే కాదు సామాన్య గ్రామీణులు, సాధారణ కార్యకర్తలు సైతం నోట్ బుక్స్,పెన్నులు, కూరగాయలను తేవటం విశేషం. దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ప్రారంభించిన ఆనవాయితీని కొనసాగిస్తూ.. ఉదయాన్నే కుటుంబ సభ్యులు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కింజరాపు ప్రభాకర్‌లతో కలిసి తమ నివాసంలో పూజలు చేశారు. అనంతరం ఎర్రన్నాయుడు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారిని మంత్రులు కలుసుకున్నారు. నిమ్మాడలో మంత్రులను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తదితరులు ఉన్నారు. ఇరువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ.300 కోట్లతో రహదారులు : గుమ్మడి సంధ్యారాణి



పాచిపెంట (చైతన్యరథం): రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.300 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. పాచిపెంట మండలం చెరుకుపల్లి జాతీయ రహదారి నుంచి పారమ్మకొండ వరకు రూ.1.60 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. పెదచీపురువలసలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మూడు నెలల్లో బీటీ రోడ్డు పూర్తి చేసిన గుత్తేదారును అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో రూ.79 కోట్లతో మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. సాలూరు నియోజకవర్గంలో రూ.80 కోట్లతో రహదారులు, 60 గ్రామాలకు తాగునీటి సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిశిఖర గ్రామం కరాడవలసలో కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, మరికొన్ని చోట్ల నెలకొల్పుతామని చెప్పారు. సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారని, సంక్రాంతి నుంచి అన్న క్యాంటీన్లు, ఉగాదికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లు... నేటి నుంచి బుకింగ్

రాష్ట్రంలో అతి పెద్ద పండగ సంక్రాంతి. పండగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. జనవరి 9 నుంచి 12వ తేదీ మధ్య కాచిగూడ - కాకినాడ టౌన్, కాకినాడ టౌన్ - కాచిగూడ, హైదరాబాద్ - కాకినాడ టౌన్, కాకినాడ టౌన్ - హైదరాబాద్ మధ్య ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు సీపీఆర్వో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లకు బుకింగ్ సదుపాయం జనవరి 2వ తేదీ ఉదయం 8 గంటల నుంచి అందుబాటులోకి రానుంది. ఈ రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయని పేర్కొన్నారు. కాచిగూడ - కాకినాడ టౌన్ ట్రైన్ (07653) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.30 గంటలకు కాచిగూడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది.

అలాగే కాకినాడ టౌన్ - కాచిగూడ రైలు (07654) ఈ నెల 10, 12 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 5.10 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 4.30 గంటలకు కాచిగూడకు చేరుకోనుంది. ఈ రైళ్లు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నాయి. హైదరాబాద్ - కాకినాడ పట్టణం రైలు (07023) జనవరి 10వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు పయనంలో ఈ రైలు (07024) జనవరి 11వ తేదీన రాత్రి 8గంటలకు కాకినాడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

## ఈనెల 6వ తేదిన ఉండిలో లోకేష్ పర్యటన




ఉండి (చైతన్యరథం): ఉండిలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జనవరి 6న రానున్నారని ఉపసభాపతి, ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణరాజు వెల్లడించారు. ఉండి ఉన్నత పాఠశాలలో తనతో పాటు దాతల సహకారంతో తీర్చిదిద్దిన అదనపు గదుల నిర్మాణాలు, సీసీ రహదారులు, మైదానాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం సమకూర్చిన వసతులను ఆయన పరిశీలించారు.

## గ్యాంబ్లింగ్ ఆడడం చట్ట వ్యతిరేకం : వర్మ



పిఠాపురం (చైతన్యరథం): ఏపీలో సంక్రాంతికి ముందే కోళ్ల కత్తులు దూస్తున్నాయి. పొంగల్‌కి రెండు వారాల ముందే పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. బరులు గీసి బస్తీ మే సవాల్ అంటున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోనూ కోడి పందాలు షురూ అయ్యాయ్. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దయెత్తున చేరుకున్న అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ. 13 రోజులు ముందే పిఠాపురంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఆయన.. కోడి పందాలకు పచ్చజెండా ఊపారు. కత్తులు కట్టని కోడిపుంజులను దువ్వి మరీ బరిలోకి దింపారు వర్మ. పందెంలో అలసిపోయిన కోడిపుంజుకు నోటితో నీళ్లు కొట్టి పందానికి పంపారు. అభిమానుల కేరింతల మధ్య కొద్దిసేపు కోడి పందాలును వీక్షించారు. ఈ సందర్భంగా.. సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు వర్మ. పిఠాపురంలో సాంప్రదాయ కోడి పందాలు, ఎడ్ల పందాలు జరుగుతాయని ప్రకటించారు. అయితే.. కోడిపుంజులకు కత్తులు కట్టకుండా, హింసించకుండా జరిగే సాంప్రదాయాలను మాత్రమే ప్రోత్సహిస్తామని చెప్పారు. గ్యాంబ్లింగ్ లాంటి జూదాలను ఆడకూడదని పిలుపునిచ్చారు. గ్యాంబ్లింగ్ ఆడడం చట్ట వ్యతిరేకమని స్పష్టం చేశారు.

## విశాఖ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్ కలకలం



విశాఖ సెంట్రల్ జైలులో మొబైల్ ఫోన్లు దొరకడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేగింది. పోలీసులు రెగ్యులర్ తనిఖీలు చేపడుతుండగా.. పెన్నా బ్యారక్ సమీపంలోని భూమిలో నాలుగు అడుగుల లోతున ఓ అనుమానాస్పద ప్యాకెట్ లభ్యమైంది. అందులో ఏముందా అని చూడగా.. ఆ ప్యాకెట్‌లో రెండు సెల్‌ఫోన్లు, పవర్ బ్యాంక్, ఫోన్ బ్యాటరీ, రెండు ఛార్జింగ్ కేబుల్స్ కనిపించాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. లభ్యమైన మొబైల్ ఫోన్లలో ఎలాంటి సిమ్ కార్డ్స్ లేకపోవడం.. ఇక అవి దొరికిన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్, మరికొందరు ఖైదీలు ఉండటంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మాజీ ఎంపీ ఎంవీవీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసులో రౌడీషీటర్ హేమంత్ కుమార్ నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం అతడు ఓ హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్నాడు. విశాఖ జైలులో జరిగిన ఈ పరిణామంపై జైలు సూపరింటెండెంట్ ఆరిలోవ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. సెంట్రల్ జైలు సిబ్బంది పాత్రపైనా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిఒక్కరి మేలే లక్ష్యంగా కూటమి పాలన : జీవీ

● వినుకొండలో చీఫ్ విప్ జీవీ నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వినుకొండ (చైతన్యరథం): కొత్త సంవత్సరంలో రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ మేలు జరగాలి, ఆ మంచిని పదిమందితో పంచుకోవాలన్నదే తను దేవుడిని కోరుకునే ఒకేఒక్క విషయమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పట్టాలెక్కిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ఏడాది మొత్తం సానుకూల వాతావరణంలోనే సాగుతుందని బలంగా నమ్ముతున్నా అన్నారు. వినుకొండలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కేకును కోసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు జీవీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్చకులు వేదమంత్రోచ్చారణతో జీవీ ఆంజనేయులుకు వేదాశీర్వచనం అందించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, నిశ్శంకర శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి దంపతులు, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, పట్టణ, గ్రామీణ సీఐలు శరత్ బాబు, ప్రభాకర్, తదితరులు జీవీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవీ పిలుపు మేరకు ఆయనకు అభినందనలు తెలిపేందుకు వచ్చినవారు పుస్తకాలు, పెన్నులు, నిఘంటువులను అందజేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫొటోలు దిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 2024 క్యాలెండర్లను ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన వసంత



మైలవరం (చైతన్యరథం): పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. తెలుగు యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు లంకా లితీష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు.

అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను, పి.ఆర్.టి.యూ, క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. వార్తప్రభ దినపత్రిక క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు.

ఎన్డీయే నాయకులు, అధికారులు, కూటమి కుటుంబ సభ్యులు అక్కడకు విచ్చేసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జి.కొండూరు మండల టీడీపీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2025 ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి

## ప్రజారంజక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ బొండా



విజయవాడ (చైతన్యరథం): సరికొత్త ఆనందాలతో అందరి జీవితాలు వెలిగిపోవాలని కోరుకుంటూ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రభుత్వ అధికారులు, పోలీసులు, మున్సిపల్ అధికారులతో పాటు పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు బుధవారం బొండా ఉమాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బొండా ఉమామహేశ్వరరావు మరిన్ని పదవులు అలంకరించాలని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారందరిని బొండా ఉమా పేరుపేరునా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత 2024కు వీడ్కోలు పలుకుతూ 2025లోకి విచ్చేయడం శుభపరిణామని, ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం, అందులో భాగంగా సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజలు అధికారులు నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్యన నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం మంచి సంతృప్తిని అందించిందన్నారు. 2024లోని చేదు జ్ఞాపకాలను దూరం చేస్తూ 2025లో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతుడ్ని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. విజయవాడ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ కార్పొరేటర్లు, 21 డివిజన్లఅధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలి : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే మాధవికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది పెన్నులు, పుస్తకాలు తీసుకొని రావటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా మన కష్టార్జితాన్ని ఉపయోగించాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు, రైతులు, యువత, అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో సంతోషంగా ఉండాలని, రాష్ట్రం ప్రగతి పథంలో నడిచి, ప్రజలకు అంతా మంచి జరగాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



జగ్గయ్యపేట (చైతన్యరథం): నూతన ఏడాదిలో అందరికి మంచి జరగాలని, ప్రతిఒక్కరూ ఆనందంతో సంతోషంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆకాంక్షించారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు రఘురాం తెలిపారు. బుధవారం జగ్గయ్యపేటలోని ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలను అభిమానులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు ఎన్టీఆర్ జిల్లా నుంచి ఏడు నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు, ప్రజలు రఘురాంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం



మైలవరం (చైతన్యరథం): కొత్త సంవత్సరంలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు గొల్లపూడి కార్యాలయానికి నూతన సంవత్సర సందర్భంగా పలువురు నేతలు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని భగవంతుడ్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

# శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నూతన సంవత్సరం (2025) సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తాతయ్యకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నివాసానికి వెళ్లి రఘురామ్‌కి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సోమిరెడ్డి పిలుపు.. టీడీపీ శ్రేణుల మేలుకొలుపు

సర్వేపల్లి, (చైతన్యరథం): నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపును ఆయన అనుచరులు తూచ తప్పకుండా పాటించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు, చీరలన ఇచ్చి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అధికారులు, పలువురు బొకేలు, శాలువాలు, పూలమాలలు తెచ్చినప్పటికీ ఎక్కువ శాతం మంది గిరిజనులు, పేదలు, విద్యార్థులకు ఉఫయోగపడే సామగ్రి అందజేయడంపై సోమిరెడ్డి అభినందనలు తెలిపారు. సోమిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు జిల్లా నలువైపులా నుంచి తరలివచ్చిన వారితో వేదాయపాళెంలోని క్యాంప్ కార్యాలయం కిటకిటలాడింది. శుభాకాంక్షల రూపంలో వచ్చిన దుప్పట్లు,



చీరలను వెంటనే గిరిజన కాలనీల్లో పంపిణీ చేయాలని సోమిరెడ్డి అనుచరులకు సూచించారు.

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు బైరెడ్డి శుభాకాంక్షలు



కనిగిరి(చైతన్యరథం) కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధితో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నూతన సంవత్సరంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానన్నారు.

ఇప్పటికే అభివృద్ధికి మారుపేరుగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేరు మారు మ్రోగుతుందని, ఆరు నెలల కాలంలో కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు తెచ్చారన్నారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ప్రకాశం జిల్లాలోనే కార్పొరేట్ వైద్యశాలగా తయారు చేసిన ఘనత డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి దక్కుతుందని బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన టీడీపీ కార్యాలయం

### ◆ఎమ్మెల్యే పిలుపుతో పుస్తకాలు, పెన్నులు, అందజేసిన నేతలు

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారికి నియోజకవర్గ ప్రజానీకం, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచే



నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి కార్యకర్తలు భారీగా తరలిరావటంతో కార్యాలయం వద్ద కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. పేద విద్యార్థులకు సహకారం అందించాలని, పూలదండలు, శాలువాలు వద్దని పిలుపునివ్వటంతో పలువురు నాయకులు, కార్యకర్తలు, పుస్తకములు, పెన్నులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారికి అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కొత్త సంవత్సరంలో గిద్దలూరు ప్రజానీకం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెంది ముందుకు సాగాలని, గిద్దలూరు కొత్త పుంతలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ప్రజలకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభం

మదనపల్లి (చైతన్యరథం): పట్టణంలో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్‌ను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ప్రారంభించారు. పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ దొరస్వామి నాయుడు, గుండ్లపల్లి ప్రభాకర్, బావ నారాయణ, గుండ్లపల్లి లోకేష్, సుదర్శన్, ఉదయ్, శరణ్, విక్కీ , తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదీ బీసీల నామ సంవత్సరం




తిరుపతి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలకు ప్రభుత్వ పదవుల్లో పెద్దపీట వేశారని బీసీ నాయకులు చెప్పారు. బుధవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించారన్నారు. రాష్ట్ర డిజిపిగా బీసీ సామాజిక వర్గం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు, శాసనసభ స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు లాంటి సీనియర్ మోస్ట్ బీసీ నాయకులను నియమించి బీసీలను అత్యున్నత గౌరవం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. రానున్న రోజుల్లో కూడా బీసీలకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుంది. చీఫ్ సెక్రటరీగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీలలో పండుగ వాతావరణం నెలకొంది. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి సీనియారిటీని గౌరవించకుండా ,అధికార దర్పంతో తన సొంత సామాజిక వర్గాని వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు! బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ! అని మరొకసారి చంద్రబాబు నాయుడు గారు నిరూపించారన్నారు. అందుకనే 2025 సంవత్సరాన్ని, బీసీల నామ సంవత్సరంగా ప్రకటించారన్నారు. ఈ ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, జిల్లా వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులు బాలకృష్ణ నాయుడు,టిడిపి నాయకులు సురేషు, కరుణాకర్, శ్రీరాముల నాయుడు, శరవణ, గోవిందరాజులు, సురేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రాయచోటి, జనవరి(చైతన్యరథం): నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మంత్రివర్యుల సతీమణి హరితమ్మ, నిచ్చల్ నాగిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేసి రాయచోటి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.



# ఎమ్మెల్యే కందుల నివాసంలో కోలాహలం

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాణరెడ్డి ఇంటి వద్ద జరిగిన 2025 నూతన సంవత్సరం వేడుకలలలో మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టీడీపీ జనసేన బీజేపీ శ్రేణులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ జనసేన బీజేపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసారి ఎమ్మెల్యే పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు, అధికారులు పూలదండలు,బొకేలకు బదులుగా వినోత్నంగా నోట్ బుక్‌లు, పెన్నులు ఇచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే నోట్ బుక్‌లు, పెన్నులు పేద విద్యార్థులకు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

# రాజంపేటలో సంబరాలు

రాజంపేట, (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం రాజంపేట, రాయచోటి నియోజకవర్గల నుంచి ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున హాజరై రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యంకు గజమాలలు, పూలదండలు శాలువాలు పండ్లుమాలల,ు పుస్తకాలు, పెన్నులతో హృదయపూర్వక నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం బీజేపీ, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షాజహాన్‌కు టీడీపీ నేతల శుభాకాంక్షలు

రామసముద్రం:(చైతన్యరథం): మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు మదనపల్లిలోని ఎమ్మెల్యే షాజహాన్ భాష నివాసమలో బుధవారం మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి స్వీట్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, నడింపల్లి రమేష్, మాజీ జెడ్పీటీసీ శివశంకర్, కృష్ణంరాజు, రాజస్వామి, పెద్దిరెడ్డి,సీతారామస్వామి, చిన్న స్వామి,రూపేష్ రెడ్డి, మహేష్ రెడ్డి, బాలాజీ ఆదర్శ పాఠశాల చైర్మన్, వడ్డెర సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప, మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ చైర్మన్ కృష్ణప్ప కనగని సోమనతరెడ్డి, నాగరాజు, ఉలపాడు శ్రీనివాసులు వారి దంపతులు,జావిద్ భాష, కృష్ణమూర్తి,బాబా జాన్,ఎల్ శివ, రెడ్డిప్ప రెడ్డి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ భాష నాయకత్వంలో ఈ కొత్త సంవత్సరంలో మదనపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు మరింత సేవ చేయాలని తెలిపారు.







# 27 గ్రామాల్లో తాగునీటి సరఫరాకు చర్యలు

◆మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టీకరణ

ఉరవకొండ (చైతన్యరథం): ఉరవకొండ మండలంలో 27 గ్రామాలకు తాగునీటి సరఫరా చేయనున్నట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో బుధవారం పనులకు మంత్రి భూమిపూజ చేశారు. జలజీవన్ మిషన్ కింద రూ.2154.80 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉరవకొండ ఆర్డబ్ల్యుఎస్ డిఈ షఫ్రీన్, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవి ప్రసాద్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న మంత్రి

గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారిని మంత్రి పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి ఆలయంలో నిద్ర చేసి బుధవారం ఉదయమే నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రికి ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం మంత్రికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీడీపీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యాలయ సిబ్బంది



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలోని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు శాలువాలు, గజమాలలతో సత్కరించి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్, ఓబుళపతి, కోయగూర పెద్దన్న, నరేంద్ర కుమార్ యాదవ్, వడ్డే రామకృష్ణ , అరుగుల రాజు , మల్లికార్జున ,శివయ్య, నాగేంద్ర ,గణేష్, ఓం నాథ్ ,వెంకటేశు, బాలిరెడ్డి ,నలిపిరెడ్డి ,బండి.ఎర్రి స్వామి ,ఓబులేసు ,ఓబయ్య. కురుబ ఓబుళపతి. వడ్డే రామాంజినేయులు లక్ష్మినాథ్ మండిపోగల ఎర్రి స్వామి రాచేపల్లి శ్రీనాథ్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ధర్మవరంలో మరింత అభివృద్ధి చేస్తాం

◆టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ స్పష్టీకరణ

◆శ్రీరామ్‌కు టీడీపీ శ్రేణుల శుభాకాంక్షలు

◆జనసంద్రంగా ధర్మవరం టీడీపీ కార్యాలయం

ధర్మవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూస్తారని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నూతన సంవత్సరం వేళ ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కనిపించింది. రామగిరి మండలం వెంకటాపురంతో పాటు ధర్మవరంలోని టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల వరకు పరిటాల శ్రీరామ్ వెంకటాపురంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం అందుబాటులో ఉన్నారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ధర్మవరంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంతో కార్యాలయ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. కార్యకర్తలు, అభిమానులు శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025లో ధర్మవరం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు ఈ ఏడాది పార్టీపరంగా శభవార్తలు వింటారన్నారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఈ సంవత్సరం మా అడుగులు ఉంటాయని శ్రీరామ్ తెలిపారు.



# టీడీపీలో వైసీపీ నేతల చేరిక

మడకశిర ((చైతన్యరథం): మడకశిర మండలం కల్లుమరి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారితోపాటు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో కల్లుమరి సర్పంచ్ నాగరాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో అత్యుత్తమ స్థాయికి చేరవచ్చు

తనకల్లు (చైతన్యరథం): విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కదిరి రూరల్ సిఐ నాగేంద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు గైడులు, మెటీరియలు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, తనకల్లు ఎస్సై గోపి చేతులమీదుగా తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కదిరి రూరల్ సీఐ నాగేంద్ర మాట్లాడుతూ విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా ఉన్నత విద్యతో రాణించాలన్నారు. సమాజంలో మహిళల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని సూచించారు. పేదరికాన్ని జయించాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం విద్య కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేపడుతున్నదని, పేదలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కావడి ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ నేడు తాము ఎంతగానో అభిమానించే మా నాయకుడు కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ జన్మదినం సందర్భంగా కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న బాలికలకు గైడు, మెటీరియల్ పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. బాలికలు ప్రతిఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి షాహిదా, కస్తూర్బా బాలికల ఉపాధ్యా యినులు, తనకల్లు ఎస్సై గోపి, తెదేపా నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్రప్రసాద్, వార్డ్ మెంబర్ తీరుపల్లి దామోదర్, సుంకర మురళీ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్, తెలుగు యువత జిల్లా కో ఆర్డినేటర్ ముద్దం శెట్టి శివ శంకర్, శంకర్ నాయుడు, సైక్ మొహమ్మద్, నాగురి వినీత్, షఫీ, జిట్టా నాగరాజు, మనోహర్, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, శంకర్ రెడ్డి, బీజేపీ నాయకులు నరేష్ , సురేష్, రమణ, విద్యార్థినులు పాల్గొన్నారు.





## మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌కు

# టీడీపీ నేతల శుభాకాంక్షలు

ఖాజీపేట (చైతన్యరథం): కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన కేసి కెనాల్ నీటి సంఘం చైర్మన్ రెడ్డెం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో వారి అనుచరులతో కలిసి ఘనంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ దుంపలగట్టు రెడ్డెం ఈశ్వర్ రెడ్డి, తవ్వ రవీంద్రారెడ్డి, తవ్వ కిషోర్ రెడ్డి, వీరంరెడ్డి సంజీవ్ కుమార్ రెడ్డి, తుంపలగట్టు డీలర్ పత్తి ఈశ్వర్ రెడ్డి , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీలోని. తెలుగుదేశం పార్టీ నాయకులు కమలాపురం గౌస్, నంద్యాల సుబ్బయ్య ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఎమ్మెల్యే ను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందు సుబ్బయ్య, కమ్మ నరసింహులు , పుల్లూరు పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

## ◆ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గడువు పొడిగింపు

## ◆రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ : కొత్త సంవత్సరం వేళ అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది. న్యూఢిల్లీలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను విలేకర్ల సమావేశంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు.



సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు.

ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే 50 కిలోల బస్తా డీఏపీ రూ.1,350 రైతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. డీఏపీ ఎరువుల సబ్సిడీకి అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

### కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని మోదీ ట్వీట్

కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన అన్నదాతలు గర్వకారణం. 2025 మొదటి కేబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.



# రక్షణ రంగంలో సంస్కరణలపై దృష్టి

## ◆రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: భారత రక్షణ దళాల్లో సమీకృత థియేటర్ కమాండ్ల ఏర్పాటు దిశగా ఈ ఏడాది మరిన్ని అడుగులు పడే అవకాశం ఉంది. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. 2025 నుంచి సంస్కరణల సంవత్సరంగా ప్రకటించారు. కీలక ప్రాజెక్టులు, సంస్కరణలు, ఇతర అంశాల పురోగతిని ఈసందర్భంగా సమీక్షించారు. సమష్టిగా వివిధ రకాల అపరేషన్లు నిర్వహించగల సామర్థ్యమున్న టెక్ ఫోర్స్‌ మార్చే దిశగా పని చేయనున్నారు. ఈసందర్భంగా పలు కీలక అంశాలను గుర్తించారు.

సైబర్, స్పేస్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, హైపర్ సోనిక్ రోబోటిక్స్ రంగాలపై సంస్కరణలు దృష్టిసారించాలని ఈ భేటీలో రక్షణ శాఖ నిర్ణయించింది. ఆపరేషన్ల అవసరాలకు తగినట్లు దళాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకొన్నారు. అవసరాలకు తగినట్లు వెంటనే సమకూర్చుకోవడం, అభివృద్ధి చేయడానికి వీలుగా కీలకమైన ఆయుధ కొనుగోళ్ల విధానాలను సరళీకరించాలని నిర్ణయించారు. సాయుధ దళాల ఆధునికీకరణ ప్రయాణంలో సంస్కరణల సంవత్సరం కీలకమైన ముందడుగని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. "దేశ రక్షణ సన్నద్ధతలో ఈ చర్యలు ఊహించని ముందడుగుకు పునాదిగా మారతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## కొత్త సంవత్సరం వేళ..

# ముంబైలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

ముంబయి: కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అదే సమయంలో వారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ముంబయి మహానగరంలో కొత్త ఏడాది సంబరాల వేళ పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు బుధవారం తెల్లవారుజాము వరకూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్స్పెక్టర్లు, 12 వేలకు పైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.



# తల్లీ చెల్లెళ్లను చంపిన కసాయి

## ◆యూపీలో దారుణం.. నిందితుడి అరెస్ట్

లక్నో: కొత్త సంవత్సరం వేళ ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. లక్నోలోని ఓ హోటల్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మహిళలు హత్యకు గురయ్యారు. కుటుంబ కలహాల కారణంగా అర్షద్ (24) అనే యువకుడు తన తల్లి, నలుగురు చెల్లెళ్లను కిరాతకంగా హత్య చేశాడు. మంగళవారం రాత్రి అర్షద్ తన కుటుంబంతో ఆగ్రా నుంచి లక్నో వచ్చాడు. అక్కడ ఓ హోటల్‌లో గది తీసుకుని వారంతా అక్కడే ఉన్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరగడంతో అర్షద్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. మృతుల్లో 9 ఏళ్ల చిన్నారి కూడా ఉంది. హోటల్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హోటల్‌కు చేరుకున్న పోలీసులు నిందితుడు అర్షద్‌ను అదుపులోకి తీసుకుని హత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన ఠాణాక పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబంలో కలహాల కారణంగానే ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

బుధవారం ఉదయం హోటల్ సిబ్బంది గదిలోకి వెళ్లి చూడగా చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదుగురి మృతదేహాలను చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ సమయంలో నిందితుడు కూడా గదిలోనే ఉన్నాడు. హుటాహుటిన హోటల్‌కు చేరుకున్న పోలీసులు నిందితుడు అర్షద్‌ను అరెస్ట్



చేశారు. మృతుల్లో అర్షద్ తల్లి అస్మాతో పాటు నలుగురు సోదరీమణులు ఆలియా (9 సంవత్సరాలు), అల్షియా (19), రహ్మాన్ (18), అక్సా (16) ఉన్నారు. కాగా, అర్షద్ తండ్రి ప్రస్తుతం ఘటనా స్థలం నుంచి పరారీలో ఉన్నాడు. ఈ హత్యలో అతడి ప్రమేయం కూడా ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్షద్ తండ్రి ఆచూకీ కోసం పోలీసు బృందం ముమ్మరంగా గాలిస్తోంది.

ఇదిలావుండగా నిందితుడు అర్షద్ తన కుటుంబ సభ్యులను తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. లక్నో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలానికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించి ఆధారాలు సేకరించారు. పూర్తి విచారణ చేపట్టిన తరువాత మీడియాకు వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# డ్రగ్స్ కేసులో 8 మంది పాకిస్థానీలకు జైలు శిక్ష

ముంబయి: డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్థాన్ జాతీయులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7 కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు.

2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్ తరలిస్తున్న బోటును భారత కోస్ట్‌గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణంలోని పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పొచ్లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా.. హెరాయిన్ అని తేలింది.

ఎనిమిది మంది పాకిస్థాన్ జాతీయులతో పాటు మూడు శాటిలైట్ ఫోన్లు, జీపీఎస్ నావిగేషన్ చార్టు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. అనంతరం నిందితులను దక్షిణ ముంబయి పోలీసులకు అప్పగించారు. అయితే, ఈ కేసులో నిందితులకు గరిష్ఠంగా శిక్ష విధించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుమేశ్ పుంజ్వానీ కోర్టును అభ్యర్థించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. ఈ కేసులో దోషులకు శిక్షలు ఖరారు చేశారు.

# సీఎం ఎదుట 11 మంది మావోయిస్టుల లొంగుబాటు

ముంబయి : దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకొంది. ఈక్రమంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తోంది. అలాంటి వేళ మహారాష్ట్రలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమీక్షంలో మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో తార్కా సిడం సైతం ఉన్నారు.

గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు.

ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు.

# ముంబయి దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు అప్పగింత!

26/11 ముంబయి దాడుల సూత్రధారి తహవూర్ రాణాను అమెరికా నుంచి భారత్ తీసుకొచ్చే ప్రయత్నాల్లో కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. అతడిని త్వరలోనే భారత్‌కు అప్పగించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలోని న్యాయస్థానం అతడిని నేరగాళ్ల ఒప్పందం కింద భారత్‌కు అప్పగించవచ్చని పేర్కొంది. అంతేకాదు అతడికి వ్యతిరేకంగా న్యూఢిల్లీ తగినన్ని సాక్ష్యాలు సమర్పించినట్లు తెలిపింది. దీంతోపాటు న్యాయమూర్తి కూడా రాణా ఈ నేరంలో భాగస్వామి కావచ్చనే అభిప్రాయం వ్యక్తంచేశారు.



రాణాపై ఇప్పటికే ముంబయి పోలీసులు 26/11 దాడులకు సంబంధించి దాదాపు 405 పేజీల ఛార్జిషీటు దాఖలు చేశారు. పాక్ ఐఎస్ఐఐ ఏజెన్సీ, లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. నేరగాళ్ల ఒప్పందం ప్రకారం దాని పరిధిలోకి వచ్చిన వ్యక్తికి ఒకే నేరానికి రెండుచోట్ల శిక్షలు అనుభవించడం కుదరదు. ఈనేపథ్యంలో రాణా అప్పీల్ చేసుకొన్న ప్యానెల్ కూడా అతడికి ఇది వర్తించదని తేల్చిచెప్పింది. 26/11 దాడులకు ముందు ఆ కుట్ర మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్లు చెబుతున్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయం. ముంబయిలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ఉగ్ర దాడులు, కుట్రపై రాణా, హెడ్లీపై కేసులు నమోదు చేశారు. 26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్బీఐ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొన్నారు.

పాకిస్థాన్ ఉగ్రవాదులు నవంబర్ 26, 2008 రాత్రి పాక్ నుంచి కొలాబా సముద్రతీరానికి చేరి ముంబయిలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయిన ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్లోకి చొరబడ్డారు. వెంటనే వారి చేతుల్లో ఉన్న ఏకే-47 తుపాకులతో తూటాల వర్షం కురిపించారు. ఊహించని ఘటనలతో వణికిపోయిన అక్కడి ప్రజలు భయంతో పరుగులు తీశారు. పోలీసులు అక్కడికి చేరుకునేలోపే దాదాపు 58 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడినుంచి బయటకు వచ్చిన ఉగ్రవాదులు వీధుల్లోకి వచ్చి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఇలా వరుసగా 12 చోట్ల దాడులు జరిగాయి. దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు.

# భద్రతా మండలిలో పాక్‌కు రెండేళ్లు చోటు



పాకిస్థాన్ గురువారం నుంచి ఐరాస భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా చేరింది. దీనిపై ఆ దేశ దౌత్యవేత్త మునీర్ అక్రమ్ మాట్లాడుతూ తమ దేశం చురుకైన నిర్మాణాత్మక పాత్రను పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం తమ బృందం యత్నిస్తుందన్నారు. పాకిస్థాన్ నేటి నుంచి 2026 డిసెంబరు వరకు ఐరాసలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో ఒకటిగా ఉంటుంది.

ఇప్పటి వరకు జపాన్ ఉన్న ఈ స్థానంలో ఇక నుంచి పాక్ వచ్చి చేరనుంది. దీంతో పాటు డెన్మార్క్, గ్రీస్, పనామా, సోమాలియా దేశాలు కూడా కొత్తగా భద్రతా మండలిలోకి వచ్చాయి.

ఉగ్రవాదానికి పురిటిగడ్డగా ఉన్న పాక్‌కు ఈ కీలక సభ్యత్వం లభించడం విశేషం. ముఖ్యంగా ఇస్లామిక్ స్టేట్, అల్ ఖయిదాలపై ఆంక్షల కమిటి నిర్ణయాలు, ఉగ్రవాదులను గుర్తించే తీర్మానాల్లో ముఖ్యపాత్ర పోషించనుంది. ఇటీవల కాలంలో పాక్‌లో అఫ్గాన్ ప్రేరేపిత ముఠాల దాడుల నేపథ్యంలో ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకొంటుందనేది కీలకంగా మారింది.

ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా భద్రతా మండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయింది. 53 దేశాలతో ప్రారంభమైన ఐరాసలో ఇప్పుడు సభ్యదేశాల సంఖ్య 193కు చేరింది. ఇన్నేళ్లలో భద్రతా మండలిని ఒకే ఒక్కసారి 1965లో విస్తరించారు. దాంతో మండలి సభ్యదేశాల సంఖ్య 15కు చేరింది. ఇందులో వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలుగా అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ నేటికీ కొనసాగుతున్నాయి. మిగతా 10 తాత్కాలిక సభ్య దేశాలు రొటేషన్ పద్ధతిపై మారుతుంటాయి.

# గడువులోగా దక్షిణ కొరియా అధ్యక్షుడిని అరెస్ట్ చేస్తాం

## ◆దర్యాప్తు అధికారుల స్పష్టీకరణ



సియోల్: దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. యూన్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అందుకు అంగీకరించినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. జనవరి 6లోపు యూన్ సుక్ యోల్ అరెస్టు ప్రక్రియను పూర్తిచేస్తామని విచారణాధికారులు ప్రకటించారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'మార్షల్ లా' అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్ (జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన తన అధ్యక్ష అధికారాలను, విధులను ప్రధానమంత్రి హన్ డక్ సూకి అప్పగించాల్సి వచ్చింది. యూన్‌ను తప్పించాలా, కొనసాగించాలా అన్న అంశాన్ని ఈ కోర్టు 180 రోజుల్లోగా తేల్చనుంది. కాగా యూన్ సైతం దక్షిణ కొరియా అధ్యక్ష పదవి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు చెబుతున్నారు.

### ఇజ్రాయెల్ డ్రోన్ దాడుల్లో

# హమాస్ కమాండర్ అబ్దల్ హదీ సబా హతం



ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన డ్రోన్ దాడుల్లో హమాస్ కమాండర్ అబ్దల్ హదీ సబా హతమయ్యాడు. తాజాగా అక్టోబర్ 7 నాటి దాడుల కీలక సూత్రధారి అబ్దల్ హదీ సబాను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇజ్రాయెల్ – హమాస్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. ఖాన్ యూనిస్‌లోని మానవతా సాయం పొందుతున్న అబ్దల్ హదీ ఇటీవల జరిపిన డ్రోన్ దాడుల్లో మృతి చెందినట్లు తెలిపింది. అబ్దల్ అనేక ఉగ్రవాద దాడులకు నాయకత్వం వహించాడని, అక్టోబర్ 7 నాటి దాడులకు కారకులైన వారిని తుద ముట్టించేందుకు తమ ఆపరేషన్ కొనసాగుతోందని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది.

గతేడాది జనవరిలో హమాస్ నాయకుడు సలేహ్ అరౌరీని తామే హతమార్చామని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. లెబనాన్‌పై జరిగిన దాడుల్లో హమాస్ డిప్యూటీ పొలిటికల్ హెడ్, మిలిటెంట్ వింగ్ వ్యవస్థాపకులు అరౌరీతో సహా మరో ఐదుగురు హతమయ్యారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో సుమారు 1200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని బంధించి గాజాకి తీసుకెళ్లింది. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. పలు ఘటనల్లో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది మృతి చెందారు. 1,08,338 మందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.



# అమెరికాలో రోడ్డు ప్రమాదం పది మంది మృతి

## ◆ 30 మందికి గాయాలు

వాషింగ్టన్: కొత్త ఏడాది ఆరంభంలో విషాదం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలు చేసుకుంటున్న జనం మీదకు ఒక కారు దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పది మంది మరణించగా 30 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని తెలుస్తున్నది. అమెరికాలోని న్యూ ఓర్లీన్స్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బోర్బన్ స్ట్రీట్‌లో నూతన సంవత్సర వేడుకలకు వేలాది మంది తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజామున 3:15 గంటల సమయంలో ఒక కారు వేగంగా అక్కడున్న జనంపైకి దూసుకెళ్లింది. దీంతో సుమారు పది మంది అక్కడికక్కడే మరణించారు. 30 మందికిపైగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

కాగా, ఈ సంఘటన తర్వాత వాహనం డ్రైవర్ కిందకు దిగి కాల్పులు జరిపినట్లు అక్కడున్న కొందరు వ్యక్తులు తెలిపారు. దీంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరపడంతో ఆ వ్యక్తి పారిపోయినట్లు చెప్పారు. ఈ సంఘటన నేపథ్యంలో బోర్బన్ స్ట్రీట్‌ను పోలీసులు బ్లాక్ చేసినట్లు వెల్లడించారు.

# అమెరికా రెండో రీపర్ డ్రోన్‌ను కూల్చిన హూతీ

యెమెన్‌లో హూతీ రెబల్స్ అమెరికాకు చెందిన అత్యాధునిక ఎక్యూ-9 డ్రోన్‌ను కూల్చారు. ఈ శ్రేణికి చెందిన డ్రోన్‌ను వారు కూల్చడం వరుసగా 72 గంటల వ్యవధిలో ఇది రెండోసారి. ఈ విషయాన్ని హూతీల ప్రతినిధి వెల్లడించారు. "72 గంటల్లో రెండో డ్రోన్‌ను మా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చగలిగింది. ఈ యుద్ధంలో ఇటువంటి డ్రోన్‌ను కూల్చడం ఇది 14వసారి" అని పేర్కొన్నారు. స్థానికంగా అభివృద్ధి చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ సాయంతోనే ఆ డ్రోన్‌ను కూల్చేసినట్లు వెల్లడించారు.

హూతీలు అంతర్జాతీయ సముద్ర మార్గంలోని నౌకలపై దాడులు చేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా మిత్రపక్షాలు, ఇజ్రాయెల్ నౌకలను లక్ష్యంగా చేసుకొంటున్న విషయం తెలిసిందే.

ఇటీవల ఐరాసలోని ఇజ్రాయెల్ ప్రతినిధి డానీ డానన్ మాట్లాడుతూ హూతీలను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తమ దేశంపై క్షిపణి దాడులు ఆపకపోతే హమాస్, హెజ్‌బొల్లాకు పట్టిన దారుణమైన గతే పడుతుందని పేర్కొంది. పశ్చిమాసియాలో ఏ లక్ష్యంపైన అయినా దాడి చేయగల సత్తా తమ దేశానికి ఉందని పేర్కొన్నారు. అంతకు కొద్ది గంటల ముందే టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియాన్ ఎయిర్‌పోర్టుపై దాడికి హూతీలు తీవ్రంగా ప్రయత్నించారు. దీనిలో భాగంగా హైపర్సోనిక్ మిసైల్ తోపాటు జుల్ఫికర్ బాలిస్టిక్ క్షిపణిని కూడా ప్రయోగించారు. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా యుద్ధ నౌకల నుంచి యెమెన్‌లోని హూతీ స్థావరాలపై భారీగా దాడులు జరిగాయి.



# ఆసీస్‌తో ఐదో టెస్టు.. రిషభ్ పంత్‌పై వేటు?



అదరగొట్టిన రిషబ్ పంత్ ఈ సారి నిరాశపరుస్తున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు అతను 37, 1, 21, 28, 9, 28, 30 స్కోర్లు నమోదు చేశాడు. దీంతో రిషభ్‌పంత్‌ను తుది జట్టు నుంచి తప్పించాలని టీమ్మేనేజ్మెంట్ యోచిస్తున్నట్లు సమాచారం. పంత్ స్థానంలో మరో వికెట్‌కీపర్ ధ్రువ్ జురెల్‌ని తీసుకోవాలనుకుంటున్నారట.

ఆస్ట్రేలియా, భారత్ మధ్య జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా ఐదో టెస్టు మొదలవనుంది. ఈ మ్యాచ్ భారత్‌కు చాలా కీలకం. ఇందులో గెలిస్తేనే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. అంతేకాదు సిడ్నీ టెస్టులో భారత్ గెలిస్తే.. బీజీటీ సిరీస్ 2-2తో సమం అవుతుంది. ఈ నేపథ్యంలో ఐదో టెస్టు విషయంలో టీమ్ ఇండియా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా ఎ, ఇండియా ఎ జట్ల మధ్య జరిగిన రెండో అనధికార టెస్టులో ధ్రువ్ జురెల్ రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 80, రెండో ఇన్నింగ్స్‌లో 68 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. పెర్త్‌లో ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టుకు రోహిత్ అందుబాటులో లేకపోవడంతో జురెలు తుది జట్టులో దక్కింది. కానీ, అతను నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 12 పరుగులే చేశాడు.

# వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన భారత్

## - వైశాలికి కాంస్యం

తాజాగా జరిగిన వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత్‌కు చెందిన ఆర్.వైశాలి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో చైనాకు చెందిన ఝు జినార్‌పై 2.5-1.5 తేడాతో వైశాలి గెలిచింది. అయితే సెమీస్‌లో చైనాకు చెందిన ఝు వెంజన్ చేతిలో 0.5-2.5 తేడాతో ఓటమిని చవి చూసింది. ఇక ఇటీవలే ర్యాపిడ్ ఈవెంట్‌లో కోనేరు హంపి టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే.

దేశం మరింత గర్వపడేలా చేసింది

మరోవైపు వైశాలి విజయాన్ని కొనియాడుతూ చెస్ అభిమానులు, పలువురు ప్రముఖులు నెట్టింట పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో చెస్ గ్రాండ్‌మాస్టర్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన సీనియర్





ప్లేయర్ విశ్వనాథన్ ఆనంద్ ఆమె విజయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వైశాలిపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఇక ర్యాపిడ్ ఈవెంట్ టైటిల్‌ను గెలుచుకున్న కోనేరు హంపిని కూడా ఆయన సోషల్ మీడియా వేదికగా అభినందించారు.

"వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించిన వైశాలికి అభినందనలు. ఆమె దేశం మరింత గర్వపడేలా చేసింది. ఆమెకు, ఆమె చెస్‌కు మద్దతు ఇస్తున్నందుకు ఎంతో చాలా సంతోషంగా ఉన్నాం." అంటూ ట్విట్టర్ వేదికగా విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు.

ఇద్దరు ప్లేయర్స్ - ఒకే టైటిల్ !

ఇదిలా ఉండగా, పురుషుల ఓపెన్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్ రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచితో తలపడ్డారు. అయితే మూడు సార్లు వీళ్ల గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో ఆ టైటిల్‌ను ఈ ఇద్దరూ పంచుకోవాల్సి వచ్చింది.

# తిలక్ వర్మ విధ్వంసం..

### ఉత్కంఠ పోరులో హైదరాబాద్ విజయం





ప్రతిష్టాత్మక విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ సంచలన విజయాన్నందుకుంది. గ్రూప్-సీలో భాగంగా కర్ణాటకతో అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ(106 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 99), వరుణ్ గౌడ్ (82 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 109) అసాధారణ బ్యాటింగ్‌తో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 320 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (112 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 124) సెంచరీ సాధించగా... ఆర్ సమరణ్(75 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 83) హాఫ్ సెంచరీతో రాణించాడు.

హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ 3 వికెట్లు తీయగా.. మహమ్మద్, రోహిత్ రాయుడు తలో వికెట్ తీసారు. అనికేత్ రెడ్డి(2/40) రెండు వికెట్లు తీసాడు. అనంతరం లక్ష్య ఛేదనలో హైదరాబాద్ 49.4 ఓవర్లలో 7 వికెట్లకు 322 పరుగులు చేసి నెగ్గింది. చివర్లో తనయ్ త్యాగరాజన్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25)కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

కర్ణాటక బౌలర్లలో ప్రవీణ్ దుబే(2/49), నికిన్ జోస్(2/45) రెండేసి వికెట్లు తీయగా.. అభిలాష్ శెట్టి, విద్యాధర్ పాటిల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యఛేదనలో ఓపెనర్లు రోహిత్ రాయుడు(0), తన్మయ్ అగర్వాల్(35) విఫలమైనా.. తిలక్ వర్మ, వరుణ్ గౌడ్ కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 112 పరుగులు జోడించారు. ఈ కీలక భాగస్వామ్యం హైదరాబాద్‌కు విజయాన్నందించింది.

# 'బుమ్రా లేకపోతే వార్ వన్ సైడే'

## - ఆసీస్ మాజీ క్రికెటర్ మెక్‌గ్రాత్

టీమ్‌ఇండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ఆసీస్ మాజీ ఆటగాడు మెక్ గ్రాత్ ప్రశంసల వర్షం కురిపించాడు. బుమ్రాకు తానొక పెద్ద అభిమానినని తెలిపాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేయకపోతే, సిరీస్ ఆసీస్‌కు అనుకూలంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. జనవరి 3నుంచి సిడ్నీలో ఐదో టెస్టు జరగనున్న నేపథ్యంలో మెక్ గ్రాత్ మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

'భారత జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా కీలక ప్లేయర్. బుమ్రా లేకపోతే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఏకపక్షంగా సాగేది. బుమ్రా ఒక అద్భుతమైన బౌలర్. బుమ్రా బౌలింగ్‌లో కొంచెం హైపర్ ఎక్స్ టెన్షన్ ఉంటుంది. అది నా బౌలింగ్‌లో కూడా ఉండేది. బుమ్రా తన బౌలింగ్‌లో నియంత్రణను కలిగి ఉన్నాడు. నేను బుమ్రాకు పెద్ద ఫ్యాన్' అని మెక్ గ్రాత్ మీడియా సమావేశంలో బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.

### ఆధిక్యంలో ఆసీస్

రీసెంట్‌గా మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్టులో భారత్‌పై ఆసీస్ విజయం సాధించడంతో సిరీస్‌లో పైచేయి సాధించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 2-1 ఆధిక్యంలో ఉంది. సిడ్నీ వేదికగా జరిగే ఐదో టెస్టులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్ ఉవ్విళ్లూరుతోంది.

### వెన్నుముకగా బుమ్రా

బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియాకు వెన్నుముకగా పేసర్ బుమ్రా







నిలుస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన 4 టెస్టుల్లో 30 వికెట్లు తీసి ఈ సిరీస్?లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. కీలక సమయాల్లో వికెట్లు తీసి రాణిస్తున్నాడు. అలాగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా కెప్టెన్సీలోనే ఏకైక టెస్టు టీమ్‌ఇండియా గెలుపొందడం విశేషం.

### మరో రికార్డు

కాగా, బుధవారం ఐసీసీ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ రేటింగ్స్ సాధించిన భారత బౌలర్‌గా బుమ్రా రికార్డ్ సృష్టించాడు. తాజా ర్యాంకింగ్స్‌లో బుమ్రా 907 రేటింగ్స్‌తో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా బౌలర్ సాధించిన అత్యధిక రేటింగ్స్ ఇవే. ఈ క్రమంలో మాజీ స్పిన్నర్ అశ్విన్‌ను వెనక్కినెట్టేశాడు. గతంలో అశ్విన్ 904 రేటింగ్స్ సాధించాడు.

# క్రికెట్‌లో రాణిస్తే ప్రచారం అక్కర్లేదు: ధోని !

సోషల్ మీడియాలో చాలా అరుదుగా యాక్టివ్‌గా ఉండే స్టార్లలో భారత లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ కూడా ఒకడు. ధోని 2020లో తన అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. అయితే అతను ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. తాజాగా ఇంత తక్కువ సోషల్ మీడియా ప్రొఫైల్‌ను ఎలా మెయింటెన్ చేస్తున్నావని ఓ వ్యక్తి ధోనిని అడిగాడు. అప్పుడు ధోని చాలా నిజాయితీగా సమాధానం ఇచ్చాడు.

తనను తాను ప్రమోట్ చేసుకోవాలని తన మేనేజర్లు తనపై ఒత్తిడి తెస్తారని, అయితే తన ఆట బాగుంటే తనకు పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) అవసరం లేదని ధోని పేర్కొన్నాడు. "నేను ఎప్పుడూ సోషల్ మీడియాకు పెద్ద అభిమానిని కాదు. అంతటా నాకు వేర్వేరు మేనేజర్లు ఉన్నారు. వారందరూ పుష్ చేస్తూనే ఉన్నారు. నేను 2004లో ఆడటం ప్రారంభించాను. ప్రచారం చేసుకోవాలని మేనేజర్లు సూచించే వారు. నేను మంచి క్రికెట్ ఆడితే, నాకు పీఆర్ అవసరం లేదనే సమాధానం కూడా నా దగ్గర ఉంది" అని యూరోగ్రిప్ ట్రెడ్ టాక్స్‌లో ధోని పేర్కొన్నాడు.

భారత జట్టు గొప్ప కెప్టెన్లలో ఎంఎస్ ధోనీ ఒకరు. టీ20 ప్రపంచ కప్ (2007), ఒడిఐ ప్రపంచ కప్ (2011), ఛాంపియన్స్ ట్రోఫీ (2013) మూడు ప్రధాన ఐసీసీ వైట్-బాల్ టైటిళ్లను గెలుచుకున్న ఏకైక కెప్టెన్‌గా లెజెండ్ గా ధోని నిలిచాడు. ధోని భారత్ ఎన్నో చిరస్మరణీయమైన విజయాలను అందించాడు. అతను చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదు ఐపిఎల్





టైటిల్‌ను సంపాదించి పెట్టాడు. 2023లో ఫ్రాంచైజీకి టైటిల్‌ని అందించిన తర్వాత ధోని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్ బాధ్యతలను రుతురాజ్ గైక్వాడ్ అప్పగించారు. అయితే జట్టు సరిగా రాణించకపోవడంతో మళ్లీ ధోనినే కెప్టెన్సీ అప్పగించారు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు 43 ఏళ్ల ధోనిని సీఎస్కే అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఉంచుకుంది. ఫ్రాంచైజీలు ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడని పక్షంలో తమ ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ కేటగిరీలో ఉంచుకునేందుకు ఐపీఎల్ కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# భారత్ ఆటగాళ్లపై కోచ్ గంభీర్ ఆగ్రహం

టీం ఇండియా ఆటగాళ్లపై కోచ్ గంభీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనాలు బుధవారం వెల్లడించాయి. మెల్‌బోర్న్ టెస్ట్‌లో ఘోర పరాజయం అనంతరం డ్రెస్సింగ్ రూమ్లో ఈ మేరకు సంభాషణ సాగినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించింది. '6 నెలలుగా మీకు నచ్చినట్లుగా ఆడారు. ఇక నుంచి ఇదంతా ఆపండి. జట్టు వ్యూహాలకు అనుగుణంగా ఆడని ఆటగాళ్లపై వేటు వేస్తాం.' అని గంభీర్ అన్నట్లు సమాచారం. గంభీర్ వ్యూహాలు.. మైదానంలో ఆటగాళ్ల ప్రదర్శనతో ప్రస్తుతం జట్టులో వివాదం రాజుకున్నట్లు తెలుస్తోంది. మెల్బోర్న్ టెస్ట్‌లో పంత్ అనవసర షాట్ ఆడి ఔట్ కావడం మ్యాచ్ గతిని తిప్పేసిన విషయం తెలిసిందే. రోహిత్, కోహ్లి సైతం ఈ సిరీస్‌లో వరుసగా భారీ స్కోర్లు చేయడంలో విఫలం అవుతున్నారు. ఈ నేపథ్యంలో గంభీర్ హద్దు దాటే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది.

డ్రెస్సింగ్ రూమ్ విషయాలు లీక్.. సీనియర్లు సీరియస్ మరోవైపు టీం ఇండియా డ్రెస్సింగ్ రూంలో సంభాషణ వివరాలు బయటకు రావడం పట్ల భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, శ్రీవత్స్ గోస్వామి సీరియస్ అయ్యారు. డ్రెస్సింగ్ రూమ్ సంభాషణలు అత్యంత గోప్యంగా ఉండాలని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాలు ఇంతటితో ఆగవని గోస్వామి అన్నారు.



బ్లో అప్
ఐశ్వర్యా మీనన్

# అనుపమ పోస్ట్ వైరల్



యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ 'అ..ఆ' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తర్వాత పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు 'శతమానం భవతి' సినిమాతో కుర్రాళ్లను ఆకట్టుకుంది. ప్రతి ఇంట్లో ఇలాంటి ఓ మరదలు ఉంటే బాగుండు అనే ఫీలింగ్ వచ్చేలా ప్రేక్షకుల్లో మంచి మార్కులు సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. ఇక అప్పటి నుంచి అనుపమ అందానికి, కూల్ లుక్కు ఫిదా అయిన యువత.. రీసెంట్గా వచ్చిన 'టిల్లు స్క్వేర్' లో ఆమె లుక్ చూసి షాక్ అయ్యారు.

ఇలాంటి సినిమాలు చేయకు అంటూ ప్రాధేయపడ్డారు. అయినా పట్టించుకోని ఈ అమ్మడు.. నటీగా ఎలాంటి రోల్ అయినా తను నటించనగలనని చెప్పుకొచ్చింది. ఇక ప్రజెంట్ 'పరధా' తో పాటు పలు మూవీస్ తో బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో కూడా యాక్టీవ్ ఉంటూ రెచ్చిపోతుంది. తన హాట్ ఫొటో షూట్లతో, టెంప్టింగ్ పోజులకు కుర్రాళ్లను మెస్మరైజ్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా లేటెస్ట్ ట్రెండీ వేర్‌లో దర్శనమిచ్చిన ఈ బ్యూటీ.. 'ఆహా ఆహా ఆహా ఆహా.. సాక్ ప్యాంట్ అండ్ దొంగిలించబడిన చొక్కాతో బతికేస్తున్న' అనే క్యాప్షన్ ఇచ్చి కొన్ని ఫోటోలు షేర్ చేయగా.. ప్రజెంట్ అవి వైరల్ అవుతున్నాయి.



# దబిడి దిబిడే అంటున్న 'డాకు మహారాజ్'!

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను దర్శకుడు బాబీ డైరెక్ట్ చేస్తుండటంతో ప్రేక్షకుల్లో ఈ చిత్రంపై అదిరిపోయే అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి.

అయితే, ఈ సినిమా నుంచి న్యూ ఇయర్ కానుకగా మరో సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాలోని మూడో సింగిల్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ మూవీలో మూడో సింగిల్ సాంగ్‌గా 'దబిడి దిబిడి' అనే పాటను జనవరి 2న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు ఓ అదిరిపోయే పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. ఈ పాటలో బాలయ్యతో పాటు బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది.

ఇక ఈ సినిమాలో బాబీ డియోల్ విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి.

# నేడు 'గేమ్ ఛేంజర్' ట్రైలర్

## స్పెషల్ గెస్ట్‌గా దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి



మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'గేమ్ ఛేంజర్' ట్రైలర్‌ను జనవరి 2న సాయంత్రం 5.04 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ సినిమాతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కాగా, జనవరి 2న 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు స్పెషల్ గెస్ట్‌గా దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి రాబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. దీంతో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌పై హైప్ మరింతగా పెరిగిపోయింది.

ఇక ఈ సినిమాలో అందాల భామ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా ఎస్.జె.సూర్య విలన్ పాత్రలో నటిస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# తెలుగు సినిమాలో మైల్ స్టోన్‌గా 'ఓజి"నిలుస్తుంది



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఎన్నో అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ కూడా ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా ఈ చిత్రంకి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే ఈ సినిమాలో తాను ఇచ్చిన హంగ్రీ చీతా స్కోర్ ఆల్రెడీ ఇప్పటికీ అంతా వింటున్నారు.

మరి లేటెస్ట్ గా థమన్ ఓ సోషల్ మీడియా స్పేస్ లో మాట్లాడుతూ ఓజితో అసలు మామూలుగా ఉండదు అని అలాగే ఓజి తెలుగులో ఒక మైల్ స్టోన్ గా నిలిచిపోతుంది అని పవన్ ఫ్యాన్స్ కి గట్టి ఎగ్జైట్మెంట్ ని తాను అందించాడు. దీనితో తన కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి. ఇక ఈ చిత్రంలో అర్జున్ దాస్, శ్రేయ రెడ్డి తదితరులు నటిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# తండేల్ రెండో సింగిల్ సాంగ్‌కు టైమ్ ఫిక్స్

అక్కినేని నాగచైతన్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తండేల్' కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు చందు మొండేటి తెరకెక్కిస్తుండగా పూర్తి రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ రూపొందుతోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, బుజ్జి తల్లి సాంగ్‌కు సాలిడ్ రెస్పాన్స్ లభించింది.

ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండో సింగిల్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'నమో నమ: శివాయ' అంటూ సాగే ఈ శివశక్తి సాంగ్‌ను గతంలోనే రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఈ సాంగ్ రిలీజ్ వాయిదా పడింది. ఇక ఇప్పుడు ఈ సాంగ్‌ను జనవరి 4న సాయంత్రం 5.04 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

ఈ సినిమాలో అందాల భామ సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఫిబ్రవరి 7న తండేల్ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

# చిన్నారులతో కలిసి 2025కి స్వాగతం పలికిన న్యాచురల్ స్టార్ నాని

ప్రపంచవ్యాప్తంగా ప్రజలు 2025 నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. వివిధ దేశాల్లో తమదైన పద్ధతిలో ఈ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కుర్రకారు ఎంజాయ్ చేస్తూ సందడి చేశారు. సెలబ్రిటీలు మొదలుకొని సామాన్య ప్రజల వరకు అందరూ 2025 న్యూ ఇయర్ వేడుకను గ్రాండ్‌గా జరుపుకున్నారు. ఇక టాలీవుడ్ స్టార్స్ కూడా ఈ నూతన సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు.

అయితే, న్యాచురల్ స్టార్ నాని కూడా 2025 ని తనదైన విధంగా స్వాగతం పలికారు. చిన్నారులతో కలిసి నాని ఈ నూతన సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్ ఇచ్చారు. చిన్నారులతో ఈ కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం సంతోషంగా ఉందని నాని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ క్రమంలో నాని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పిక్ వైరల్ అవుతోంది. ఇక సినిమాల విషయానికి వస్తే నాని ప్రస్తుతం 'హిట్-3' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

